బియ్యానికి బదులు 3 కిలోల రాగులు పంపిణీ

» జేసీ ఎం.జాహ్నవి

అనకాపల్లి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో రేషన్ కార్డుదారులకు డిసెంబరు నెలకు సంబంధించి కోటాలో బియ్యానికి బదులు 3 కిలోల రాగులు పంపిణీ చేయనున్నట్టు జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు పోషకాహారం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. రేషన్ కార్డు వున్న ప్రతి కుటుంబానికి మూడు కిలోల బియ్యానికి బదులు రాగులు గురువారం నుంచి అందజేయనున్నామన్నారు.

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

జిల్లాలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటానికి ఎస్పీ తుహిన్‌సిన్హా పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీలు ఎం.దేవప్రసాద్, ఎల్.మోహన రావు, తదితరులు పాల్గొన్నారు.

- అనకాపల్లి రూరల్/ ఆంధ్రజ్యోతి



జిల్లా పోలీసు కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎస్పీ తుహిన్‌సిన్హా

భక్తిశ్రద్ధలతో సుబ్రహ్మణ్య షష్ఠి

జిల్లాలో సుబ్రహ్మణ్య షష్ఠిని బుధవారం ఘనంగా నిర్వహించారు. పలు ఆలయ ప్రాంగణాల్లో గల సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి భక్తులు పాలాభిషేకాలు చేశారు. అనంతరం పూజలు చేశారు. వేకువజాము నుంచే భక్తులు తరలిరావడంతో ఆలయాలు కిటకిటలాడాయి.

- పాయకరావుపేట/ఆంధ్రజ్యోతి

పాయకరావుపేటలోని పాండురంగస్వామి ఆలయంలో సుబ్రహ్మణ్యస్వామికి పూజలు చేస్తున్న భక్తులు



పనులు పూర్తయ్యే మార్గమేదీ?

(అనకాపల్లి- ఆంధ్రజ్యోతి)

దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించని చందంగా ఉంది... అనకాపల్లి నుంచి అచ్యుతాపురం రోడ్డు నిర్మాణ పనుల తీరు. పారిశ్రామిక ప్రాంతానికి రాకపోకలకు ఎంతో అవసరమైన ఈ రోడ్డు నిర్మాణ పనుల విషయంలో గత వైసీపీ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మొదటి ప్రాధాన్యంగా అనకాపల్లి నుంచి వయా మునగపాక, అచ్యుతాపురం, పూడిమడక రోడ్డు పనులు చేపట్టేందుకు ముందుకొచ్చింది. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. స్థానికులు తమకు టీడీఆర్ బాండ్లు వద్దని భీష్మించుకుని కూర్చోవడంతో పనులు ముందుకు సాగడం లేదు.



అచ్యుతాపురంలో పిల్లర్ల స్థాయిలో ఫ్లైఓవర్

అనకాపల్లి- అచ్యుతాపురం రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు

- భూములు కోల్పోతున్నవారికి టీడీఆర్ బాండ్లు ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయం
- వ్యతిరేకిస్తున్న కొందరు రైతులు, వ్యాపారులు
- రోడ్డు పనులు నిలిపివేయాలంటూ కొందరు కోర్టుకు..
- ముందుకు సాగని భూ సేకరణ
- వీఎంఆర్‌డీఏ, స్థానిక రెవెన్యూ అధికారులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నా ఫలితం శూన్యం



మునగపాక మండలంలో రోడ్డు పనులు

అనకాపల్లి జాతీయ రహదారి కూడలి నుంచి మునగపాక, అచ్యుతాపురం మీదుగా పూడిమడక వరకు సుమారు 13.78 కిలోమీటర్ల పొడవున నాలుగు లైన్‌ల రోడ్డు నిర్మాణానికి రూ.347 కోట్ల అంచనాలతో పరిపాలనా ఆమోదం లభించింది. 2022 జూన్ 17న రోడ్డు పనులు రెండేళ్లలో పూర్తి చేసేందుకు హైదరాబాద్‌కు చెందిన బీవీఎస్ఆర్ నిర్మాణ సంస్థకు టెండర్ల ద్వారా నిర్మాణ పనుల బాధ్యతను అప్పగించారు. అగ్రిమెంట్ కూడా చేసుకున్నారు. అయితే పనులు మాత్రం కదల్లేదు. ఎన్నికల ముందు యువగళం పాదయాత్రకు వచ్చిన యువనేత నారా లోకేశ్ ఈ ప్రాంతంలో పర్యటించిన సందర్భంగా పలువురు అనకాపల్లి, అచ్యుతాపురం రోడ్డు నిర్మాణ పనుల ఆవశ్యకతను వివరించారు. అధికారంలోకి రాగానే రోడ్డు పనులు ... మిగతా 8వ పేజీలో

ఓవర్‌లోడు వాహనాలు టౌన్‌లోకి వస్తే సీజ్ చేస్తాం

» డీఎస్పీ ఎం.శ్రావణి



క్వారీ యజమానులు, లారీ యజమానులతో మాట్లాడుతున్న డీఎస్పీ శ్రావణి

అనకాపల్లి టౌన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): అధిక లోడుతో వాహనాలు పట్టణంలోకి వస్తే ఆ వాహనాలను సీజ్ చేస్తామని అనకాపల్లి డీఎస్పీ ఎం.శ్రావణి హెచ్చరించారు. బుధవారం పోలీసు అతిథి గృహ సమావేశమందిరంలో క్వారీ యజమానులు, లారీ యజమానులతో సమావేశమయ్యారు. ట్రాఫిక్‌పై అవగాహన కల్పించారు. భారీ వాహనాలు పట్టణంలోకి రాకూడదని సూచించారు. అలాగే అధికలోడుతో వాహనాలు నడపరాదని, అలా నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీఐలు ఎం.వెంకటనారాయణ, జి.ప్రేమ్‌కుమార్, జి.అశోక్‌కుమార్, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాజన్, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డిపోల్లో సీసీ కెమెరాలు

» బియ్యం విక్రయాలకు చెక్ చెప్పేందుకు ఉన్నతాధికారుల నిర్ణయం


- 8లో

దూరవిద్య పరీక్షల్లో మాస్ కాపీయింగ్

కొత్తవలస ప్రగతి డిగ్రీ అండ్ పీజీ కాలేజీలో అక్రమాలు

- ఒక్కో విద్యార్థి నుంచి నాలుగు వేల నుంచి పది వేల రూపాయల వరకూ వసూలు
- ముందుగానే విద్యార్థుల చేతికి ప్రశ్నపత్రం
- సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారిన విద్యార్థుల చిట్‌చాట్
- స్క్వాడ్‌ను పంపించామన్న డైరెక్టర్





మాస్ కాపీయింగ్ జరుగుతున్న ప్రగతి డిగ్రీ కళాశాల, (ఇన్‌సెట్‌లో) సమాధానాలతో కూడిన జెరాక్స్ కాపీలు

విశాఖపట్నం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఆంధ్ర విశ్వవిద్యాలయం దూరవిద్య పరీక్షల్లో యథేచ్ఛగా మాస్ కాపీయింగ్ జరుగుతోంది. తమ వద్ద పరీక్షలు రాస్తున్న విద్యార్థుల నుంచి కొన్ని కాలేజీల యాజమాన్యాలు డబ్బులు వసూలు చేసి, ప్రశ్నపత్రాన్ని ముందుగానే లీక్ చేస్తున్నాయి. విజయనగరం జిల్లా కొత్తవలసలోని ప్రగతి డిగ్రీ కళాశాల యాజమాన్యం ఈ విధంగా వ్యవహరించినట్టు ఆరోపణలు వస్తున్నాయి. ఒక్కో విద్యార్థి నుంచి నాలుగు వేలు నుంచి పది వేల రూపాయల వరకూ వసూలు చేసినట్టు తెలిసింది. ఇందుకు సంబంధించి కొందరు విద్యార్థులు ప్రగతి కాలేజీ పరీక్షా కేంద్రం ఎదురుగా ఉన్న జెరాక్స్ సెంటర్ వద్ద మాట్లాడుకుంటున్న వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. పరీక్షకు నాలుగు వేల రూపాయలు చెల్లించినట్టు ఒక అభ్యర్థి చెప్పగా, ఎవరి ద్వారా ఫీజు చెల్లించారో ఆ వీడియోలో విద్యార్థులు చర్చించుకుంటూ కనిపించారు. ఈ వీడియో బయటకు రావడంతో మరోసారి దూరవిద్య పరీక్షల నిర్వహణపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గతంలో ఈ తరహా మాస్‌కాపీయింగ్‌కు సహకరించిన కాలేజీలపై అధికారులు చర్యలు తీసుకున్నప్పటికీ పరిస్థితిలో ఏమాత్రం మార్పు రాకపోవడం గమనార్హం.

ప్రత్యేక ఏర్పాట్లు..

ఏయూ దూరవిద్య కేంద్రం బీఏ, బీకాం, బీఎస్సీ, ఎంబీఏ, ఎంసీఏ కోర్సులకు సంబంధించి మొదటి ... మిగతా 8వ పేజీలో

విజయరామరాజుపేట బ్రిడ్జికి త్వరలో మోక్షం

వంతెన నిర్మాణాన్ని ఎన్‌డీబీ పనుల్లో చేర్చిన ఆర్అండ్‌బీ అధికారులు

» ఎట్టకేలకు తొలగిన అడ్డంకులు



వంతెన స్థానంలో ప్రస్తుతం ఉన్న తాత్కాలిక కాజ్‌వే

చోడవరం, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ పరిధిలో చోడవరం -పాడేరు మార్గంలో విజయరామరాజుపేట వద్ద రెండేళ్ల క్రితం కొట్టుకుపోయిన వంతెన స్థానంలో శాశ్వత వంతెన నిర్మాణానికి అడ్డంకులు తొలిగాయి. ఈ వంతెన నిర్మాణాన్ని ఎన్‌డీబీ నిధులతో చేపట్టనున్న పనుల జాబితాలోకి తిరిగి చేర్చారు. దీంతో ఈ వంతెన నిర్మాణానికి మార్గం సుగమమైంది.



విజయరామరాజుపేట వద్ద కొట్టుకుపోయిన వంతెన(ఫైల్)

వాస్తవానికి విజయరామరాజుపేట వద్ద తాచేరు నదిపై పాత వంతెన స్థానంలో కొత్త వంతెన నిర్మాణం న్యూడెవలప్‌మెంట్ బ్యాంకు నిధులతో చేపట్టనున్న పనుల జాబితాలో ఉండేది. అయితే ఈ నిధులతో చేపట్టిన పనులకు సంబంధించి బిల్లులు మంజూరుకాకపోవడంతో పనులేవీ ముందుకు కదల్లేదు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఐదేళ్లు ఈ పనులు పట్టాలెక్కకపోవడంతో రోడ్డుతో పాటు వంతెన నిర్మాణం కూడా నిలిచిపోయింది. ఇదే సమయంలో 2023 డిసెంబరు నెలలో విజయరామరాజుపేట వద్ద వంతెన కూలిపోవడంతో అటు అల్లూరి జిల్లా, ఇటు అనకాపల్లి, విశాఖ జిల్లా ప్రజలకు కష్టాలు మొదలయ్యాయి. ఈ వంతెన స్థానంలో తాత్కాలికంగా కాజ్‌వే నిర్మించినా, వర్షాలకు కాజ్‌వే కొట్టుకుపోవడం, మూడు నాలుగు వారాలు రాకపోకలు నిలిచిపోవడం జరుగుతూ వస్తున్నది. ఆరేళ్ల క్రితం రోడ్ల అభివృద్ధికి న్యూడెవలప్‌మెంట్ బ్యాంకు ఇచ్చిన రుణంలో ఇటీవల కోత విధించడంతో ఆ ప్రభావం ఎన్‌డీబీ పనులపై పడింది. ఫలితంగా రూ.130 కోట్లతో చేపట్టిన బీఎన్ రోడ్డు పనులు రూ. 56 కోట్లకు తగ్గిపోయాయి. దీని వలన ... మిగతా 8వ పేజీలో

యథేచ్ఛగా అక్రమ లేఅవుట్లు

నిబంధనలు పాటించకుండా నిర్మాణాలు

» హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసిన అధికారులు



రామకృష్ణాపురం సమీపంలో అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు

ఎలమంచిలి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఎలమంచిలి మండలంలోని లైనుకొత్తూరు పంచాయతీ పరిధితో పాటు రేగుపాలెం పంచాయతీల పరిధిలో ల్యాండ్ కన్వర్షన్ లేకుండా అనధికార నిర్మాణాలతో పాటు అనధికారిక వెంచర్లు జోరుగా వెలుస్తున్నాయి. రాజకీయ అండదండలతో కొందరు అనుమతులు లేకుండానే నిర్మాణాలు చేపడుతున్నారు. అలాగే లేఅవుట్లు వేస్తున్నవారు కూడా నిబంధనలు పాటించడం లేదు. జిరాయితీ భూమిలో వ్యాపార సముదాయ నిర్మాణం చేపట్టాలంటే ల్యాండ్ కన్వర్షన్ చేయాల్సి ఉన్నప్పటికీ దీనిని చాలా మంది పాటించడం లేదు. ఈ రెండు పంచాయతీల పరిధిలో పుట్టగొడుగుల్లా అనధికార వెంచర్లు, నిర్మాణాలు జోరుగా వెలుస్తున్నా అధికారులు పట్టించుకోవడం ... మిగతా 8వ పేజీలో

అనధికార నిర్మాణాల క్రమబద్ధీకరణకు అవకాశం

నర్సీపట్నంలో అక్రమ నిర్మాణాలు 350

» కోర్టులో కేసులు దాఖలు చేసినవి 215

- 145 భవనాలకు నోటీసులు జారీ
- 1985 నుంచి 2025 ఆగస్టు 31లోపు నిర్మించిన భవనాలకు చాన్స్
- క్రమబద్ధీకరించుకోని భవన యజమానులపై క్రిమినల్ చర్యలు

నర్సీపట్నం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): పురపాలక సంఘంలో అనధికార భవనాలు క్రమబద్ధీకరించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. ప్లాన్ తీసుకోకుండా, ప్లాన్‌కు విరుద్ధంగా నిర్మించిన ఇళ్లు, సెట్‌బ్యాక్స్ వదలకుండా నిబంధనలు అతిక్రమించి నిర్మించిన భవనాలు, అభ్యంతరం లేని అక్రమ నిర్మాణాలను క్రమబద్ధీకరించుకోవడానికి ప్రభుత్వం బీపీఎస్ పథకం అందుబాటులోకి తెచ్చింది. ఈ మేరకు ఈ నెల 12వ తేదీన జీవోఎంఎస్ నంబరు 225 విడుదల చేసింది. 1985 జనవరి 1 నుంచి 2025 ఆగస్టు 31లోపు నిర్మించిన భవనాలకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది. మునిసిపాలిటీలో అనధికార నిర్మాణాలు 350 పైగా ఉన్నాయి. వీటిలో 215 వరకు కోర్టు కేసుల్లో ఉన్నాయి. మిగిలిన 145 భవన యజమానులకు నోటీసులు జారీ చేశారు. ఇవి కాకుండా మరో 400 అనధికార భవనాలు ఉంటాయని టౌన్ ప్లానింగ్ అధికారులు అంటున్నారు. బీపీఎస్ నోటిఫికేషన్ ఇచ్చిన 100 రోజుల్లోపు దరఖాస్తు చేసుకోవలసి ఉంది.



అనధికార నిర్మాణాలను పరిశీలిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారి సత్యనారాయణ

పూర్తి ఫీజు చెల్లించడానికి ఆరు నెలల గడువు

మునిసిపాలిటీలో ప్లాన్ మంజూరు లేకుండా ఇళ్లు నిర్మించుకున్న భవన యజమానులు, ప్లాన్‌కు విరుద్ధంగా భవనాలు ... మిగతా 8వ పేజీలో

జాతీయ స్థాయి హాకీ పోటీలకు నక్కపల్లి విద్యార్థి



రాకేశ్

నక్కపల్లి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): నక్కపల్లి జడ్పీ హైస్కూల్‌లో ఏడో తరగతి చదువుతున్న ప్రగడ సత్య దుర్గా రాకేశ్ ఈ నెల 22 నుంచి 24వ తేదీ వరకు తిరుపతి జిల్లా చంద్రగిరిలో జరిగిన రాష్ట్ర స్థాయి హాకీ పోటీల్లో సత్తా చాటి జాతీయ స్థాయి అండర్ -14 హాకీ పోటీలకు ఎంపికైనట్టు పాఠశాల హెచ్‌ఎం పి.విజయ తెలిపారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ డిసెంబరు 22 నుంచి మధ్యప్రదేశ్‌లో జరగనున్న జాతీయ స్థాయి హాకీ పోటీల్లో రాకేశ్ పాల్గొంటాడని చెప్పారు. ఈ సందర్భంగా రాకేశ్‌ను హెచ్‌ఎంతో పాటు ఉపాధ్యాయులు టీవీ రమణ, పి.వరలక్ష్మి, పీఈటీలు నీరజ, ధనలక్ష్మి అభినందించారు.

సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం: ఎమ్మెల్యే



జనవాణిలో వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

ఎలమంచిలి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్టు ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అన్నారు. బుధవారం పట్టణంలోని జడ్పీ అతిథి గృహంలో జనవాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వారం జనవాణిలో తమ దృష్టికి వచ్చే సమస్యలను సత్వరం పరిష్కరించేలా అన్ని శాఖల అధికారులు చొరవ చూపాలన్నారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బాధిత కుటుంబాలకు అందజేసారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ప్రసాదరాజు, ఎంపీడీఓ కేఎస్‌కొండలరావు, కూటమి నేతలు బొద్దపు శ్రీను, కర్రి ఝాన్సీ, కొఠారు నరేష్, మోటూరి గోపి, కొఠారు శ్రీను, పూటకూటి రమేశ్, చిట్టిబాబు పాల్గొన్నారు

ధర్మవరంలో సరస్వతిదేవీ విగ్రహావిష్కరణ



విగ్రహాన్ని ఆవిష్కరించిన కమిటీ చైర్మన్ కొఠారు సాంబ

ఎలమంచిలి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఎలమంచిలి ధర్మవరంలోని కనకమహాలక్ష్మి ఆలయ ఆవరణలో బుధవారం సరస్వతీ దేవి విగ్రహాన్ని ఆలయ కమిటీ చైర్మన్ కొఠారు సాంబ ఆవిష్కరించారు. ఉత్సవ కమిటీ ప్రతినిధులు, సభ్యులు కొఠారు కొండబాబు, తాటిపాకల మాణిక్యాలరావు, కొఠారు నరేశ్, కొనిరెడ్డి నాగు, అల్లారపు గోవిందు, శెలంశెట్టి శ్రీను, వజ్రపు నాగేశ్వరరావు, ఏబీఎల్.రాజు, పుల్లా నాని పాల్గొన్నారు.

దేవతామూర్తుల విగ్రహాల ఏర్పాటు

మునగపాక: మండల పరిధి వాడ్రాపల్లిలో వినాయక మందిరంపై పలు దేవతామూర్తులు విగ్రహాల ఆవిష్కరించారు. స్థానిక ఎల్లారమ్మ సంఘం ఆధ్వర్యంలో వినాయకుడు, దుర్గామాతతో పాటు పలు విగ్రహాలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు, టీడీపీనేత మళ్ల నర్సింగరావు, మణి, పెతకంశెట్టి రామజోగినాయుడు, మళ్ల అప్పలనాయుడు, లీలా భాస్కరరావు పాల్గొన్నారు.

శాస్త్రీయ విధానంతో సాగు సులభతరం



.తిమ్మరాజుపేటలో అవగాహన కల్పిస్తున్న అసిస్టెంట్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం

మునగపాక, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ సాగులో శాస్త్రీయ విధానం అనుసరిస్తే శ్రమ తగ్గుతుందని అనకాపల్లి వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. మండలంలో తిమ్మరాజుపేట రైతు సేవా కేంద్రం వద్ద బుధవారం రైతన్న మీ కోసం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోతాదుకు మించి ఎరువులు వాడటం వలన భూసారం క్షీణిస్తుందని చెప్పారు. సేంద్రియ ఎరువులు ఎంతో మేలు చేస్తాయన్నారు. భూసార పరీక్షలు నిర్వహించి వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు సూచనలకు అనుగుణంగా పంటలు, ఎరువులు వేయాలని తెలిపారు. జిల్లాలో లక్షకు పైగా రైతు కుటుంబాలకు ఐదు సూత్రాల అమలుపై అవగాహన కల్పించామన్నారు. గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ ఆడారి మంజు, ఏవో జ్యోత్స్నకుమారి, మాజీ సర్పంచ్ సూరిశెట్టి రాజేశ్వరి,రాము, బొడ్డేడ వెంకటరమణ, రైతులు పాల్గొన్నారు.

అచ్యుతాపురం రూరల్: రైతన్న-మీ కోసం అనే కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని ఆవరాజంలో సర్పంచ్ వియ్యపు నానాజీ ఆధ్వర్యంలో పంచ సూత్రాలు అవగాహన కార్యక్రమం జరిగింది. నీటి భద్రత, డిమాండు ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, మద్దతు ధర తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

కొండకర్ల ఆవ మత్స్యకారులకు చేయూత



తిమ్మరాజుపేటలో అవగాహన కల్పిస్తున్న అసిస్టెంట్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం

అచ్యుతాపురం రూరల్, నవంబరు 26, (ఆంధ్రజ్యోతి): కొండకర్ల ఆవ పరిధిలో చేపట వేట సాగించే మత్స్యకారులకు యాక్షన్ ఎయిడ్ కర్ణాటక ప్రాజెక్టు ఆధ్వర్యంలో చేయూత నందించనున్నట్టు ప్రాజెక్టు జాతీయ మేనేజర్ డాక్టర్ ఇర్ఫాన్ తెలిపారు. బుధవారం ఆవలో ఆయన మత్స్యకారులకు ఉచితంగా టార్పాలిన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఔషధ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో కొండకర్ల ఇన్‌లాండ్ ఫిషర్‌మేన్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.రమణ, కార్యదర్శి నాగేశ్వరరావు, సంస్థ హెచ్‌ఆర్ డీఐ కృష్ణ కుమారి, ఎన్‌జీఓ సంస్థ గ్రీన్ క్లైమేట్ వ్యవస్థాపక కార్యదర్శి జేవీ రత్నం పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ఆందోళన



అచ్యుతాపురంలో ఆందోళన చేస్తున్న దృశ్యం

అచ్యుతాపురం రూరల్, నవంబరు 26, (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన నాలుగు కోడ్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలని సిఐటీయూ, వైసీపీ ట్రేడ్ యూనియర్ నాయకులు డిమాండు చేశారు. ఈ మేరకు అచ్యుతాపురం నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద ఆందోళన చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు చోడిపిల్లి అప్పారావు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి రొంగలి రాము, మండల కన్వీనర్ కూండ్రపు సోమునాయుడు, కమిటి సభ్యులు రాజాన సత్తిబాబు, కర్రి నాయుడు, తట్టా రాజు, వైసీపీ ట్రేడ్ యూనియన్ నాయకులు మేరుగు రాజేష్, కె.నాయుడు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

జీవితంపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మాణిక్యం

అచ్యుతాపురం రూరల్, నవంబరు 26, (ఆంధ్రజ్యోతి): విద్యార్థి దశ నుంచి జీవితంపై పూర్తి అవగాహన ఏర్పరచుకోవాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పి.మాణిక్యం అన్నారు. హింసా వ్యతిరేక దినం పురస్కరించుకుని అచ్యుతా జూనియర్ కాలేజీలో ఐద్వా సంఘం ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థినులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థినులు మొబైల్ ఫోన్లను చదువు, విజ్ఞానం వంటి అంశాల కోసం మాత్రమే ఉపయోగించాలన్నారు. మహిళా చట్టాలపై అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు. కళాశాల కరస్పాండెంట్ పల్లి శేషగిరిరావు, ఐద్వా జిల్లా కార్యదర్శి ఆర్.లక్ష్మి, ఉపాధ్యాయులు సోనీ, ప్రసన్న, రత్నకుమారి పాల్గొన్నారు.



రాజ్యాంగంపై ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే, అధికారులు



కొత్తపేటలో తెలుగుతల్లి, సమరయోధుల వేషధారణల్లో చిన్నారులు



కొండకర్ల హైస్కూల్‌లో ప్రసంగిస్తున్న ఎంఈఓ దేవరాయల్

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

ఎలమంచిలి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): స్థానిక జడ్పీ అతిథి గృహంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, అధికారులతో కలిసి రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగం గొప్పతనాన్ని ఎమ్మెల్యే కొనియాడారు. గత 72 ఏళ్లలో రాజ్యాంగం ప్రాధాన్యతను వివరించారు. ప్రతిజ్ఞ చేయించారు. కొత్తపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం. వైవి.రమణ ఉపాధ్యాయులురాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు తల్లి, స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణ ఆకట్టుకున్నాయి. మునిసిపాలిటీ నెహ్రూనగర్‌లో బీజేపీ నేతలు సంవిధాన్ దివస్ నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ నేతలు ఆడారి శ్రీధర్, పప్పు ఈశ్వరరావు ఆయన సేవలను కొనియాడారు. పార్టీ నేతలు పాల్గొన్నారు.

అచ్యుతాపురంలో..

అచ్యుతాపురం రూరల్: రాజ్యాంగం నిర్మాణంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చేసిన సేవలు ఎనలేనివని స్థానిక ఎంఈఓ సీఆర్‌కే దేవరాయల్ కొనియాడారు. కొండకర్ల హైస్కూల్‌లో జరిగిన రాజ్యాంగ దినోత్సవంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈవో మాట్లాడారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. రాజ్యాంగ పీఠికను సామూహిక పఠనం చేశారు. రాజ్యాంగంలో ముఖ్యమైన ఆర్టికల్స్‌ను ప్లకార్డుల రూపంలో ప్రదర్శించారు. హెచ్‌ఎం కె.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు గాంధీ, కళ్యాణి, గీత, రాజకుమారి, వ్యాయామ ఉపాధ్యాయుడు ఉప్పాడ రాము తదితరులు పాల్గొన్నారు.



నాగులాపల్లి జెడ్పీ స్కూల్‌లో విద్యార్థుల ప్రదర్శన

మునగపాకలో..

మునగపాక: మునగపాక సంతబయలు, అంబేద్కర్ కాలనీలో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు వేర్వేరుగా నివాళులర్పించారు. దళిత నాయకులతోపాటు ఇతరులు పాల్గొన్నారు. నాగులాపల్లిలోని జడ్పీ పాఠశాలలో చిన్నారుల మాక్ అసెంబ్లీ, భారతదేశ మ్యాపు, దేశభక్తి గీతాల ఆలాపన, ప్రదర్శనలు తదితర ఆకట్టుకున్నాయి.

పాయకరావుపేట నియోజకవర్గంలో...

పాయకరావుపేట/నక్కపల్లి/ఎస్.రాయవరం/కోటవురట్ల, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పాయకరావుపేట నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. పాయకరావుపేట ఆవరణలోని అంబేడ్కర్ విగ్రహానికి తహశీల్దారు ఎస్ఏ.మహేశ్వరరావు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పల్లా విలియం కేరి, టీడీపీ మండల అధ్యక్షుడు చించెలపు ప్రదీప్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు కశింకోట సత్తిబాబు, శ్రీరాంపురం సర్పంచ్ గారా కృష్ణప్రసాద్, టీడీపీ నాయకులు రావాడ గోవిందరెడ్డి, వేములపూడి అప్పారావు, ఆది, సలికే రమణ, ఆర్‌ఐ త్రినాద్, సామాజిక కార్యకర్త జీవీవీ.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. కంటోన్మెంట్ ఏరియాలో విగ్రహానికి దళిత నేత పెదపాటి మేఘరంజన్ తదితరులు పూలమాలలువేసి నివాళులర్పించారు. రాజీవ్‌నగర్‌కాలనీలో అంబేడ్కర్ విగ్రహానికి దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు దువ్వాడ దావీదు, రాష్ట్ర నాయకురాలు దాసరి అన్నపూర్ణ పూలమాల వేసి నివాళులర్పించారు. మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి రామచంద్రరావు పాల్గొన్నారు. నక్కపల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద వైస్ ఎంపీపీ వీసం నానాజీ, టీడీపీ మండల అధ్యక్షుడు గింజాల లక్ష్మణరావు, ఎంపీడీవో బి.చైతన్య, ఎంఈవో కె.నరేశ్ తదితరులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



పాయకరావుపేటలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

ఏపీఎం భాగ్యవతి, ఏపీవో శ్రీనివాసరావు పాల్గొన్నారు. పెదబోదిగల్లం హైస్కూల్‌లో హెచ్‌ఎం ఎస్.జయశ్రీ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. సర్పంచ్ ఫాతిమా ముస్నీషా బేగం, ఉపాధ్యాయులు ఎన్‌వీఎస్ ఆచార్యులు, ఫాల్గుణరావు, పాల్గొన్నారు. ఎస్.రాయవరం మండలంలోని కొరుప్రోలు, గోకులపాడు, వెంకటాపురం, వాకపాడు, గుడివాడ గ్రామాల్లో అంబేడ్కర్ విగ్రహాలకు సైనిక్ దళ్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ అధ్యక్షుడు గారా ప్రకాశరరావు, జనరల్ సెక్రటరీ బి.విజయకుమార్, గౌరవ సభ్యులు కాకర అప్పారావు, రాజు, రమణ, నరేంద్ర, ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా సుబ్రహ్మణ్యస్వామి షష్ఠి పూజలు

రాంబిల్లి. నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని లాలంకోడూరు గ్రామంలోని స్వయంభూ శ్రీ సప్తపడగల సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్ఠి కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వేదపండితులు స్వామివారి కల్యాణం, ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, జనసేన పార్టీ రాష్ట్ర నేత సుందరపు సతీష్‌కుమార్, టీడీపీ మండల శాఖ అధ్యక్షులు లాలం భరత్, మాజీ అధ్యక్షుడు వి.దిన్‌బాబు, జనసేన పార్టీ రాంబిల్లి మండలశాఖ అధ్యక్షుడు పప్పల నూకన్నదొర, వైఎస్ ఎంపీపీ కశిరెడ్డి నరసింగరావు స్వామివారిని దర్శించి పూజలు చేశారు. సాయంత్రం స్వామివారిని ఊరేగించారు.

నక్కపల్లి: మండలంలోని గొడిచెర్ల గ్రామంలో శివాలయం వద్ద సుబ్రహ్మ



వేడుకల్లో నక్కపల్లి మాజీ వైస్ ఎంపీపీ రమణను సత్కరిస్తున్న టీడీపీ నేతలు

ణ్యస్వామి షష్ఠి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు. పలు గ్రామాల నుంచి భక్తులు ఆలయాన్ని దర్శించుకున్నారు. మాజీ వైస్ ఎంపీపీ వైబోయిన రమణ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా రమణను టీడీపీ నేతలు కురందాసు నూకరాజు, దేవర సత్యనారాయణ, గింజాల లక్ష్మణరావు సత్కరించారు. వేలాది మందికి అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు.

అచ్యుతాపురం రూరల్: మండలంలోని సెజ్ పునరావాస కాలనీ దిబ్బపాలెంలో బుధవారం శక్తివేల్ సుబ్రహ్మణ్యేశ్వర షష్ఠి పూజలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్, జనసేన పార్టీ ఉత్తరాంధ్ర వ్యవహారాల ఇన్‌చార్జి సుందరపు సతీశ్ పాల్గొన్ని ప్రత్యేక పూజలు ఆచరించారు. ఈకార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ బైలపూడి భవానీ, బైలపూడి రామదాసు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎలమంచిలి: పట్టణంలో నాగేంద్రకాలనీలోని నాగేంద్రుని ఆలయానికి తెల్లవారు నుంచి భక్తులు దర్శించుకున్నారు. అనంతరం మధ్యాహ్నం అన్న సమారాధణ నిర్వహించారు. అలాగే, పాతవీధిలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని భక్తులు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. కొత్తపేట రామలింగేశ్వర స్వామి ఆలయంలో వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం దివ్య లీలా కల్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు. అలాగే



సెజ్ పునరావాస కాలనీ దిబ్బపాలెంలో పూజల్లో ఎమ్మెల్యే విజయ్‌కుమార్

పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయ 25వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారి చిత్రపటాన్ని ఊరేగించారు.

మునగపాక: మండలంలో మునగపాక, తిమ్మరాజుపేటతో పాటు పలు గ్రామాల్లో సుబ్రహ్మణ్యస్వామి షష్ఠి వేడుకలు ఘనంగా జరిగాయి. స్వామికి ప్రత్యేక అభిషేకములు, పూజలు నిర్వహించారు. ఆయా ఆలయాలకు భక్తులు పాల్గొన్నారు. తిమ్మరాజుపేటలో అన్నసమారాధనతో పాటు ఉత్సవ విగ్రహాన్ని గ్రామ పురవీధుల్లో ఊరేగించారు.

పాయకరావుపేట: సుబ్రహ్మణ్యస్వామివారి షష్ఠి పర్వదినాన్ని పాయకరావుపేట ప్రజలు బుధవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పట్టణంలోని పాండురం



ఎస్.రాయవరంలోని ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

గస్వామి ఆలయం, బృందావనంలోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయం, ఎల్‌టీ.కాలనీలోని శివాలయం, దుర్గాలమ్మచెట్టు ఆలయం ఆవరణలోని వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామివారి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఎస్.రాయవరం: ధర్మవరం అగ్రహారం సమీపంలో ఎస్.రాయవరం రహదారి పక్కనే ఉన్న సుబ్రహ్మణ్యస్వామి ఆలయం వద్ద బుధవారం వేడుకలను వైభవంగా నిర్వహించారు. సుబ్రహ్మణ్యస్వామికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జనని హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. రోగులకు డాక్టర్లు ధర్మతేజ, సింధూషతో పాటు విజ్జు డెంటల్ క్లీనిక్ డాక్టర్ పెనగంటి సింహాద్రినాయుడు, డాక్టర్ రేష్మా పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మధ్యాహ్నం నుంచి ఆలయం వద్ద అన్నసమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ రామారావు, శివప్రసాద్ పాల్గొన్నారు.



తిమ్మరాజుపేట వేడుకల్లో పలువురు భక్తులు



లాలంకోడూరులో స్వామివారికి కల్యాణం కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

మాక్ అసెంబ్లీతో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు



నక్కపల్లి విద్యార్థిని స్నేహలతతో సెల్ఫీ దిగుతున్న మంత్రి అనిత

నక్కపల్లి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): మాక్ అసెంబ్లీ వంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల పిల్లల్లో నాయకత్వ లక్షణాలు అలవడుతాయని హోం మంత్రి అనిత అభిప్రాయపడ్డారు. బుధవారం అమరావతిలో నిర్వహించిన మాక్ అసెంబ్లీ కార్యక్రమంలో పాల్గొన్న నక్కపల్లికి చెందిన బాలిక స్నేహలతను హోం మంత్రి అనిత ఆప్యాయంగా పలకరించారు. ఆమెతో సెల్ఫీ దిగారు. మాక్ అసెంబ్లీకి ఎంపికైన బాలికలను మంత్రి అనిత అభినందించారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలపై విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాల వల్ల అవగాహన కలుగుతుందని చెప్పారు.

చట్టాలపై విద్యార్థులకు అవగాహన

పాయకరావుపేట, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): మంగవరంరోడ్డులోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో బుధవారం చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 రమేశ్‌బాబు విద్యార్థినులకు లైవ్ ప్రదర్శన ద్వారా భారత రాజ్యాంగం విశిష్టత, హక్కులు, చట్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం భవానీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీప్రకాష్ క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 30 మంది ఎంపిక

పాయకరావుపేట, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): శ్రీప్రకాష్ విద్యా సంస్థల అనుబంధ సంస్థ స్పేసెస్ డిగ్రీ కళాశాలలో బుధవారం హెటిరో డ్రగ్స్ ఫార్మా కంపెనీ(హైదరాబాద్) ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 30 మంది ఎంపికయ్యారు. ఇందుకు సంబంధించి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.రామకృష్ణారెడ్డి వివరాలు అందించారు. బుధవారం తమ కళాశాలలో హెటిరో డ్రగ్స్ ఫార్మా కంపెనీ నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూల్లో అనకాపల్లి, విశాఖ, కాకినాడ జిల్లాలకు చెందిన వివిధ కళాశాలల్లో ఫైనల్ ఇయర్ బీఎస్సీ, ఎంఎస్సీ(కెమిస్ట్రీ), బి.ఫార్మసీ, ఎం.ఫార్మసీ చదువుతున్న సుమారు 100 మంది విద్యార్థులు హాజరవగా, హెటిరో డ్రగ్స్ ఫార్మా కంపెనీ హెచ్‌ఆర్ ఎగ్జిక్యూటివ్ జి.రాజు ఆధ్వర్యంలో ఆన్‌లైన్, రాత పరీక్షలు, ఇంటర్వ్యూలు నిర్వహించారన్నారు. ఈ ఇంటర్వ్యూల్లో మంది విద్యార్థులు హెటిరో డ్రగ్స్ కంపెనీలోని క్వాలిటీ కంట్రోల్, ఎష్యూరెన్స్ తదితర విభాగాల్లో పనిచేసేందుకు అర్హత సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను విద్యా సంస్థల అధినేత సీహెచ్‌వీకే.నరసింహారావు, సంయుక్త కార్యదర్శి సీహెచ్.విజయ్‌ప్రకాష్, ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ డాక్టర్ అరుణకుమార్ త్రిపాఠి, కెమిస్ట్రీ అధ్యాపకులు తదితరులు అభినందనలు తెలిపారు.

వాహన తనిఖీలు



ఓవర్ లోడుతో పట్టుబడ్డ వాహనాలవద్ద సీఐ, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్

రాంబిల్లి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో బుధవారం స్థానిక పోలీసులు, మోటార్ వెహికల్ సిబ్బంది సంయుక్తంగా వాహనాల తనిఖీ నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా ఓవర్‌లోడుతో నేవీలోకి వెళుతున్న నాలుగు వాహనాలను గుర్తించారు. వీటికి రూ.2.85,180 లక్షల జరిమానాలు విధించినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ నరసింగరావు, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వాసులు మాట్లాడుతూ, ఓవర్ లోడింగ్‌తో వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

సర్పంచ్ గంగయ్యమ్మకు నివాళి

మునగపాక, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలో ఉమ్మలాడ గ్రామ సర్పంచ్ సూరిశెట్టి గంగయ్యమ్మ మృతదేహానికి బుధవారం అంత్యక్రియలు నిర్వహించారు. మంగళవారం రాత్రి మృతి చెందిన గంగయ్యమ్మకు కుటుంబ సభ్యులు ఉమ్మలాడ శ్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పలు పార్టీల నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

బాలిక అదృశ్యంపై ఫిర్యాదు

ఎలమంచిలి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో 12 ఏళ్ల బాలిక కనిపించడం లేదంటూ ఆమె తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్సై సావిత్రి బుధవారం తెలిపారు. మంగళవారం రాత్రి ఇంటి తాళం పోవడంతో మందలించడంతో మనస్తాపంతో కుమార్తె వెళ్లిపోయినట్టు ఆమె తండ్రి ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఎలమంచిలి ఎంపీపీ తొలగింపు

అవిశ్వాస తీర్మానం ఆమోదం పొందడంతో గోవింద్‌ను తొలగిస్తూ ఉత్తర్వులు

ఇన్‌చార్జి ఎంపీపీగా రాజాన శేషు



రాజాన శేషు

ఎలమంచిలి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఎలమంచిలి ఎంపీపీ బోదెపు గోవింద్‌ను పదవి నుంచి తొలగిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేసినట్టు బుధవారం ఎంపీడీవో కేఎస్ కొండలరావు తెలిపారు. గత నెల 18వ తేదీన ఎంపీపీ బోదెపు గోవింద్‌పై మెజారిటీ ఎంపీటీసీ సభ్యులు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం ఆమోదం పొందిన నేపథ్యంలో గోవింద్‌ను ఎంపీపీ పదవి నుంచి తొలగించినట్టు చెప్పారు. వైసీపీకి చెందిన గోవింద్ పులపర్తి సెగ్మెంట్ నుంచి ఎంపీటీసీ సభ్యుడిగా గెలుపొంది ఎంపీపీగా ఎన్నికైన విషయం తెలిసిందే.

ఇన్‌చార్జి ఎంపీపీగా రాజాన శేషు

ఎలమంచిలి మండల ప్రజా పరిషత్ అధ్యక్ష పదవి ఖాళీ ఏర్పడినందున కలెక్టర్ ఆదేశాల మేరకు కొత్త అధ్యక్షుడిని ఎన్నుకునేంత వరకు ఇన్‌చార్జి అధ్యక్షునిగా వైస్ ఎంపీపీ రాజాన సూర్య చంద్రశేషగిరిరావు కొనసాగేలా ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేసినట్టు ఎంపీడీవో తెలిపారు.

రైతు సంక్షేమానికి పెద్దపీట

కోటవురట్ల, నవంబర్ 26 (ఆంధ్రజ్యోతి): రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని మండల వ్యవసాయాధికారిణి సరోజని అన్నారు. బుధవారం సచివాలయం సిబ్బంది ఇంటింటికీ తిరిగి అన్నదాత సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల ప్రయోజనాలు కోసం పని చేస్తుందన్నారు. కోటవురట్ల మండలంలో 18 సచివాలయాలు పరిధిలోగల 25 గ్రామపంచాయతీల్లో సిబ్బంది పర్యటించి రైతన్న కోసం కార్యక్రమం సర్వే 4600 మంది రైతులకు పథకాలను వివరిస్తున్నట్టు ఆమె తెలిపారు.

ఉపాధి పనులపై సామాజిక తనిఖీలు

కోటవురట్ల, నవంబర్ 26 (ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి సామాజిక తనిఖీలు నిష్పక్షపాతం నిర్వహించాలని ఎంపీడీవో చంద్రశేఖర్ ఆదేశించారు. అన్నారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం బుధవారం ఆడిట్ సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.21.75 కోట్లలో అభివృద్ధి పనుల్లో రూ.18.73 కోట్ల వేతనాలు రూపంలోను. రూ.3.1 కోట్ల మెటీరియల్ రూపంలో నిధులు ఖర్చునట్టు తెలిపారు. 25 గ్రామ పంచాయతీల్లో ఈ నెల 27 నుంచి వచ్చే నెల 23వ తేదీ వరకు సామాజిక తనిఖీల బృందాలు పర్యటిస్తారని, వారికి అందరూ సహకరించాలని కోరారు. డిప్యూటీ ఎంపీడీవో కూర్మారావు, ఏపీవో నాగరాజు, ఎస్ఆర్‌పీ రామచంద్రరావు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సుబ్రహ్మణ్య షష్ఠి

▸▸ వేకువజాము నుంచి ఆలయాల్లో విశేష పూజలు ▸▸ పెద్ద సంఖ్యలో విచ్చేసి స్వామి, అమ్మవార్లను దర్శించుకున్న భక్తజనం



నెమలి పింఛాల అలంకరణలో అనకాపల్లి దిబ్బవీధి ఆలయంలో సుబ్రహ్మణ్యస్వామి



అంతకాపల్లి స్వయంభూ సుబ్రహ్మణేశ్వర ఆలయలో షష్ఠి పూజలు



వేడుకల్లో పాల్గొన్న డీఎస్పీ శ్రావణి

అనకాపల్లి టౌన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : సుబ్రహ్మణ్య షష్ఠిని పలు మండలాల ప్రజలు బుధవారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా వేకువజాము నుంచి స్వామి ఆలయాలకు భక్తులు పోటెత్తారు. వివిధ రకాల సుంధద్రవ్యాలు, పాలు, కొబ్బరికాయలు తదితరాలతో అభిషేకాలు జరిపారు. అనకాపల్లిలోని గవరపాలెం దిబ్బవీధిలో గల నాగేంద్రస్వామి ఆలయంలో సుబ్రహ్మణ్య స్వామిని నెమలి పింఛాలతో సుందరంగా అలంకరించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు ముందుగా స్వామిని పురవీధుల్లో ఊరేగించారు. అలాగే కన్యకాపరమేశ్వరీ ఆలయం ఆవరణలోని అయ్యప్పస్వామి ఆలయంలో సుబ్రహ్మణ్య షష్ఠిని ఘనంగా జరిపారు డీఎస్పీ ఎం.శ్రావణి స్వామిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ప్రతినిధులు ఆమెను సత్కరించి జ్ఞాపిక అందజేశారు. గవరపాలెం గౌరీపంచాయతన ఆలయంలోని అయ్యప్పస్వామి ఆలయంలోనూ సుబ్రహ్మణ్య వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. మాలధారణ చేసిన అయ్యప్పస్వామి భక్తులు సుబ్రహ్మణ్యస్వామిని పురవీధుల గుండా ఊరేగించారు. దారి పొడవున భక్తులు దర్శించుకున్నారు. గాంధీనగరం ప్రేమ సమాజం వద్ద గల సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో సుబ్రహ్మణ్యస్వామి షష్ఠి వేడుకలు ఘనంగా జరిగాయి. అలాగే సిద్ధిలింగేశ్వరస్వామి ఆలయంలో సుబ్రహ్మణ్య షష్ఠి వేడుకలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ద నాగజగదీశ్వరరావు పాల్గొని స్వామివారికి పాలాభిషేకం చేసి పూజలు జరిపారు.

సబ్బవరం : మండలంలోని అంతకాపల్లి శివారు లగుడువారి కళ్లాల వద్ద గల స్వయంభూ సుబ్రహ్మణేశ్వర ఆలయంలో స్వామివారి షష్ఠి పూజ వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. ఈ సందర్భంగా వేకువజాము నుంచి విశేష పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చి దర్శించుకున్నారు. బీజేపీ నాయకుడు చొక్కాకుల వెంకటరావు కుటుంబ సభ్యులతో కలిసి విచ్చేసి పట్టు వస్త్రాలు సమర్పించారు. మధ్యాహ్నం ఏర్పాటైన అన్న సమారాధనను ఆయన ప్రారంభించారు. గొర్లివానిపాలెంలో వల్లీ దేవసేన సహిత సుబ్రహ్మణ్వేశ్వరస్వామి ఆలయంలో షష్ఠి పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ పెద్దలు మిడతాడ మహాలక్ష్మీనాయుడు, రొంగలి దేముడు, గొర్లి అచ్చింనాయుడు, ఉమామహేశ్వరరావు, మహేశ్, సత్యనారాయణ, బోకం శ్రీను, రవిలతో పాటు పలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

రేపటి నుంచి రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలు

▸▸ లంకెలపాలెం పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహణ

▸▸ ఏర్పాట్లను పరిశీలించిన డీఈవో అప్పారావునాయుడు



మైదానాన్ని పరిశీలిస్తున్న డీఈవో అప్పారావునాయుడు

లంకెలపాలెం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పరవాడ మండలం లంకెలపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఈనెల 28 నుంచి అండర్ 14 విభాగం బాల, బాలికల రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను బుధవారం జిల్లా విద్యా శాఖాకాధికారి గిడ్డి అప్పారావునాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా పోటీల నిర్వహణకు నియమించిన కమిటీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోటీల జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం విశాఖ ఉమ్మడి జిల్లా నుంచి ఖోఖో పోటీలో తలపడనున్న క్రీడాకారులతో మాట్లాడారు. పోటీల్లో రాణించి ప్రథమ స్థానంలో నిలవాని ఆకాంక్షించారు. డిప్యూటీ డీఈవో ఎం.అప్పారావు, ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు శ్రీధర్‌రెడ్డి, హెచ్‌ఎం రౌతు నాగేశ్వరరావు, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి కె.ఎం.నాయుడు, మాజీ కార్యదర్శి ఎంవీ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనారాయణనగర్‌లో జడ్సీ విస్తృత పర్యటన



లక్ష్మీనారాయణనగర్‌లో రోడ్డుపై మురుగును పరిశీలిస్తున్న జడ్సీ చక్రవర్తి

అనకాపల్లి టౌన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని రింగురోడ్డులో గల లక్ష్మీనారాయణనగర్‌లో బుధవారం జీవీఎంసీ జోనల్ కమిషనర్ కె.చక్రవర్తి విస్తృతంగా పర్యటించారు. లక్ష్మీనారాయణనగర్ ప్రధాన రహదారి, ప్రధాన కాలువను పరిశీలించారు. రోడ్డుపై నిలిచిపోయిన నీటిని చూసి తక్షణమే పరిశుభ్రతకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే మంచినీటి పైపులైన్ పగిలిపోవడంతో నీరు వృథాగా పోవడాన్ని గమనించిన వాటర్ వర్క్ ఏఈకి ఫోన్ చేసి తక్షణమే పైపులైన్‌కు మరమ్మతు పనులు చేయాలని ఆదేశించారు. అక్కడే ఉన్న కాలువలను పరిశీలించారు. లక్ష్మీనారాయణనగర్ ప్రధాన రహదారి వద్ద నిలిచిపోయిన మురుగు నీటిని తొలగించి ప్రధాన కాలువను శుభ్రం చేయాలని శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ మాడుగుల అప్పారావు, కార్యదర్శి శివ, మూర్తిని ఆదేశించారు.

వాటర్ ట్యాంకు నిర్మాణ పనులు ప్రారంభం

లంకెలపాలెం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : పరవాడ మండలం పెదముషివాడివాడ శివారు పచ్చిగోరువానిపాలెంలో నిర్మించినున్న వాటర్ ట్యాంకు పనులను బుధవారం స్థానిక కూటమి నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కూటమి నేత కరణం నరసింగరావు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు ఇచ్చిన హామీని అమలు చేశారన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తున్నట్టు చెప్పారు. నాయకులు ఒమ్మి వెంకటరావు, బలిరెడ్డి అప్పారావు, కె.వెంకటరమణ, పిల్లా సతీశ్, పిల్లా అప్పారావు, దేముడు, నాగేశ్వరరావు, బలిరెడ్డి సతీశ్, శంకర్, రమణ, బొండా అచ్చిబాబు, తాతబ్బాయి, సంతోశ్ తదితరులు పాల్గొన్నారు.

అక్షరాస్యత సాధనకు కృషి చేయాలి : ఎంపీడీవో

పరవాడ, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో గల వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు విద్యా వలంటీర్లు కృషి చేయాలని ఎంపీడీవో బి.రమేష్‌నాయుడు పిలుపునిచ్చారు. అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం విద్యా వలంటీర్లకు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల వ్యాప్తంగా 2300 మంది వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు లక్ష్యంగా పనిచేయాలన్నారు. వెలుగు డిపార్టుమెంట్, ఉపాధి హామీ పథకం సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం బి.రంగారావు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీవో పి.అంజిత్ పాల్గొన్నారు.

సీఎం రమేష్ తల్లి మృతిపట్ల బీజేపీ నేత సంతాపం

కొత్తూరు, నవంరు 26 (ఆంధ్రజ్యోతి) : అనకాపల్లి పార్లమెంటు సభ్యుడు సీఎం రమేష్ తల్లి రత్నమ్మ మృతి పట్ల బీజేపీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు బుధవారం సంతాపం ప్రకటించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్టు పేర్కొన్నారు. యశోధ ఆసుపత్రిలో ఆమె అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందడం బాధాకరమన్నారు.

విద్యుత్ ఉద్యోగుల ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రీజనల్ కమిటీ ఎన్నిక



ఎన్నికైన నూతన కార్యవర్గం

అనకాపల్లి టౌన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఈపీడీసీఎల్ ఉద్యోగుల ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అనకాపల్లి జిల్లా రీజనల్ నూతన కమిటీ ఎన్నిక బుధవారం ఇక్కడ జరిగింది. నూతన కమిటీ అధ్యక్షులుగా ఒ.శ్రీనివాసరావు, కార్యదర్శిగా పి.చంద్రశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వై.రాజయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీగా బి.వరహాలు, కోశాధికారిగా పీఎస్ఎన్ మూర్తి, ఉపాధ్యక్షులుగా సీహెచ్.లోవరాజు, జె.అశోక్‌రాజీవ్, సీహెచ్.మధు, ఎం.రాజు పెంటయ్య, ఎస్.ఈశ్వరరావు, అసిస్టెంట్ సెక్రటరీలుగా కె.దేముడు, ఎల్.రామకృష్ణ, పి.చంద్రరావు, జి.ఎస్.ప్రకాశ్, డి.రామకృష్ణలతో పాటు ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా మరో పది మందిని ఎంపిక చేశారు. గౌరవాధ్యక్షులుగా డి.బాపిరాజును ఎన్నుకున్నారు. విద్యుత్ ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

జాతీయస్థాయి చిత్రలేఖనం పోటీలకు 'బాలభారతి' విద్యార్థిని

పరవాడ, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : దేశ రాజధాని ఢిల్లీలో వచ్చే నెల 11న నిర్వహించనున్న జాతీయస్థాయి చిత్రలేఖనం పోటీలకు సింహాద్రి ఎన్టీపీసీ బాలభారతి పబ్లిక్ స్కూల్‌కు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థిని బొండా తేజస్విని ఎంపికైంది. కేంద్ర విద్యుత్ మంత్రిత్వశాఖ బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ (బీఈఈ) ఆధ్వర్యంలో సింహాద్రి ఎన్టీపీసీ సహకారంతో ఇటీవల స్థానిక దీపాంజలినగర్‌లో 'వన్ ప్లానెట్ వన్ చాన్స్ - సేవ్ ఎనర్జీ, ఎనర్జీ కన్జర్వేషన్ రెస్పాన్‌బులిటీ, అవర్ ఫ్యూచర్' అనే అంశాలపై రాష్ట్రస్థాయిలో నిర్వహించిన పోటీల్లో తేజస్విని ప్రథమ స్థానంలో నిలవడంతో జాతీయ స్థాయికి ఎంపికైంది.

మహోన్నతమైనది భారత రాజ్యాంగం

రాజ్యాంగ దినోత్సవంలో వక్తలు





సబ్బవరం మండలం ఆరిపాక జెడ్పీహైస్కూల్ 75 అడుగుల జాతీయ జెండాను ప్రదర్శిస్తున్న డీఈవో అప్పారావునాయుడు తదితరులు



అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న రత్నాకర్

అనకాపల్లి టౌన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : భారత రాజ్యాంగ దినోత్సవాన్ని బుధవారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా అనకాపల్లి కోర్టులో జిల్లా జడ్జి నరేష్ ఆధ్వర్యంలో న్యాయమూర్తులంతా ప్రతిజ్ఞ చేశారు. రాజ్యాంగానికి లోబడి పనిచేస్తామని, ప్రజలకు నిష్పక్షపాతంగా న్యాయ సేవలందిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషినల్ సబ్ కోర్టు జడ్జి రామకృష్ణ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ధర్మారావు, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి రమేష్, రెండవ అదనపు సివిల్ జడ్జి విజయలక్ష్మి, మూడవ అదనపు సివిల్ జడ్జి నిఖిత పాల్గొన్నారు. మెయిన్ రోడ్డులోని జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ పూలమాల వేసి నివాళులర్పించారు. మన రాజ్యాంగం దేశ పౌరులకు ప్రాథమిక హక్కులను కల్పించిందని, అవి ప్రపంచానికే ఎంతో ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో డీవీఎంసీ సభ్యుడు రేబాక మధుబాబు, కొణతాల భాస్కరరావు, పలాసారావు, కట్టమూరి మంగరాజు, దొడ్డి రమణ, కోటిపల్లి శ్రీను, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. అలాగే నెహ్రూచౌక్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని జరిపారు. అంబేడ్కర్ చిత్రపటానికి సొసైటీ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్వేశ్వరరావు, సత్యనారాయణ, కనిశెట్టి సురేష్‌బాబు, కాండ్రేగుల శివశంకర్, బండి అప్పారావు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా బార్ అసోసియేషన్‌లో అధ్యక్షుడు పిళ్లా హరశ్రీనివాసరావు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. అలాగే డైట్ ఇంజినీరింగ్ కళాశాలలో అంబేడ్కర్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.వైకుంఠరావు పూలమాల వేసి నివాళులర్పించారు. రాజ్యాంగం గొప్పతనాన్ని ఆయన వివరించారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని జరిపారు. డీఐఈవో ఎం.వినోద్‌బాబు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, ఈశ్వరమ్మ, సాయితరుణ్, సంఘమిత్ర తదితరులు పాల్గొన్నారు.

సబ్బవరం : మండలంలోని పలు విద్యా సంస్థల్లో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆరిపాక జెడ్పీ హైస్కూల్‌లో జరిగిన వేడుకలకు డీఈవో అప్పారావునాయుడు హాజరై 75 అడుగుల జాతీయ జెండాను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం మహోన్నతమైనదిగా పేర్కొన్నారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులు, బాధ్యతలను వివరించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ హస్కూల్‌లో రాజ్యాంగ దినోత్సవాన్ని జరిపారు. ఈ అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సాయినగర్ కాలనీలో బీజేపీ నేతలు గొంప నర్సింగరావు, సామ్రాట్, ఆరిపాకలో వైసీపీ నేత పాలిశెట్టి సురేశ్‌రాజ్ అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో ఎంఈవోలు లక్ష్మణరావు, రవీంద్రబాబు, హెచ్‌ఎం తిరుపతిరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ బి.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

▸▸ ఎమ్మెల్యే పంచకర్ల

సబ్బవరం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. మండలంలోని తవ్వవానిపాలెంలో బుధవారం సర్పంచ్ బోకం స్వామినాయుడు అధ్యక్షతన మన పల్లెకు- మన ఎమ్మెల్యే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్‌తో కలిసి చిన్నయ్యపాలెం వద్ద నాబార్డు నిధులు రూ.20 లక్షలతో అభివృద్ధి చేయనున్న మార్కెట్ యార్డు అభివృద్ధి పనులకు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామ సమస్యలపై ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అమృతపురం రెవెన్యూ నుంచి తవ్వవానిపాలేన్ని వేరు చేయాలని, ఇనాం భూములకు హక్కు పత్రాలు త్వరితగతిన రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని, ఇళ్లు లేని పేదలకు ఇళ్లు ఇప్పించాలని, రీ సర్వే సక్రమంగా నిర్వహించాలని, జడ్పీ హైస్కూల్‌కు బీసీ హాస్టల్ మంజూరు చేయాలని సర్పంచ్ బోకం స్వామినాయుడు వినతి పత్రాలను అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రాధాన్యతా క్రమంలో సమస్యలన్నీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. పార్టీలకు అతీతంగా అర్హులందరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నట్టు చెప్పారు. రానున్న మూడు న్నరేళ్లలో సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి.చిన్నికృష్ణ, ఎంపీడీవో పి.పద్మజ, జాగృతి ఎండీ కందర్ప రమ, సీఈవో మౌక్తిక, కూటమి నేతలు పంచకర్ల వెంకటేశ్వరరావు, ఇందలి వెంకటరమణ, సాలాపు వెంకటేశ్వరరావు, బీఏరావు, ఎం.మహాలక్ష్మీనాయుడు, రోమాల చంద్రశేఖర్, గవర అప్పారావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సత్యనారాయణస్వామి ఆలయ హుండీ ఆదాయం లెక్కింపు

అనకాపల్లి టౌన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : స్థానిక సుంకరమెట్ట జంక్షన్‌లోని సత్యనారాయణ స్వామి ఆలయ హుండీ లెక్కింపు బుధవారం ఆలయ మండపంలో నిర్వహించారు. భక్తుల కానుకల రూపంలో రూ.లక్షా 24,334లు ఆదాయం లభించినట్లు ఆలయ చైర్మన్ బొడ్డేడ మురళీ, ఈవో మురళీకృష్ణ తెలిపారు. దేవదాయ శాఖ సీనియర్ అసిస్టెంట్ ఆర్‌వీఎస్ గౌరీ పర్యవేక్షణలో జరిగిన ఈ హుండీ లెక్కింపులో ఆలయ ధర్మకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి మంజూరు పత్రాలు పంపిణీ



లబ్ధిదారుడికి మంజూరు పత్రం అందజేస్తున్న రాంకీ

కొత్తూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : అనారోగ్యానికి గురైన పేదలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి అందుబాటులోకి తీసుకువచ్చారని జనసేన పార్టీ అనకాపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి భీమరశెట్టి రామకృష్ణ (రాంకీ) అన్నారు. 84వ వార్డు పార్టీ కార్యాలయంలో రూ.1,05,343ల సీఎం సహాయ నిధి మంజూరు పత్రాలను పలువురు రోగులకు బుధవారం అందజేసి మాట్లాడారు. ప్రజారోగ్య పరిరక్షణకు ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

లాడ్జిలో అసాంఘిక కార్యకలాపాలపై సీఐకి ఫిర్యాదు

అనకాపల్లి టౌన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : ఎన్టీఆర్ జంక్షన్‌లోని ఓ లాడ్జిలో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలను నియంత్రించాలని కూటమి నాయకులు బుధవారం పట్టణ సీఐ జి.ప్రేమ్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. లాడ్జిలో జరుగుతున్న వాటిని ఆయన దృష్టికి తీసుకు వెళ్లారు. సీఐని కలిసిన వారిలో జనసేన 83వ వార్డు ఇన్‌చార్జి మంగా ఈశ్వర్, జనసేన నాయకుడు వాకాడ బాబు, ఎన్టీఆర్ వైద్యాలయం అభివృద్ధి కమిటీ సభ్యుడు గొర్లి శేఖర్ ఉన్నారు.

కొత్త లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

▸▸ ప్రజా సంఘాల ప్రతినిధులు ఆందోళన



ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సంఘాల ప్రతినిధులు



పరవాడలో రాస్తారోకో నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు



కశింకోటలో...

అనకాపల్లి టౌన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను తక్షణమే రద్దు చేయాలని కార్మిక రైతు సంఘాల ప్రతినిధులు బుధవారం ఇక్కడ నిరసన తెలియజేశారు. కార్మిక సంఘాల సమాఖ్య, సంయుక్త కిసాన్‌మోర్చ, రైతు సంఘాల ఆధ్వర్యంలో ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి నెహ్రూచౌక్ మీదుగా ఆర్డీవో కార్యాలయానికి కార్మికులు, రైతు నాయకులు ప్రదర్శనగా చేరుకున్నారు. ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన తెలియజేసి ఆర్డీవో షేక్ ఆయిషాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వీవీ శ్రీనివాసరావు, ఆర్.శంకరరావు మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఏకపక్షంగా 29 కార్మిక చట్టాలను రద్దు చేసి ఉద్యోగ, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్‌ను నోటిఫై చేయడం దుర్మార్గమన్నారు. కేంద్ర ప్రభుత్వం అడుగుజాడల్లోనే రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ లేబర్‌కోడ్స్ అమలుకు రూల్స్ రూపొందించి ఎనిమిది గంటల పనిని 12 గంటలకు పెంచడం అన్యాయమన్నారు. ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కర్రి అప్పారావు, గండి నాయనబాబు, గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంటా శ్రీరామ్, ఏఐటీయూసీ నాయకులు వియ్యపు రాజు, రెడ్డిపల్లి అప్పలరాజు, శంకరరావు తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే, ఇక్కడి మెయిన్ రోడ్డులోని యూనియన్ బ్యాంక్ వద్ద ఉద్యోగులు బుధవారం నిరసన తెలియజేశారు. ఆలిండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆదేశాల మేరకు కొత్తగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్స్‌ను ఏకపక్షంగా అమలు చేస్తుండడాన్ని వ్యతిరేకిస్తూ నల్లబ్యాడ్జీలు ధరించి నినాదాలు చేశారు. యూనియన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ కాండ్రేగుల హరికృష్ణ, ఆడారి చంద్రశేఖర్, వానపల్లి లక్ష్మణరావు, రాజు, శరగడం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కశింకోట : లేబర్ కోడ్ నోటిఫికేషన్ రద్దు చేయాలంటూ ప్రజా సంఘాల ప్రతినిధులు బుధవారం ఇక్కడ ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ, ప్రజా సంఘాల నాయకులు దాకారపు శ్రీనివాసరావు, టి.తనూజ, సూర్యలక్ష్మి ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి డి.డి.వరలక్ష్మి తదితరులు మాట్లాడారు. కేంద్రం లేబర్ కోడ్‌లను అమలు చేయాలని రాష్ట్రాలపై ఒత్తిడి తెస్తుండడం అప్రజాస్వామికమన్నారు. లేబర్ కోడ్ అమలు వల్ల కనీస వేతనాలు అమలు ఉండదన్నారు. పి.ఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలు కోల్పోయే ప్రమాదముందన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక కోడ్‌లను అమలు చేసే విధానాలను వెనక్కి తీసుకోవాలని కోరారు. అనంతరం తహశీల్దార్ తిరుమలరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అచ్చియ్యమ్మ, నూకరత్నం, లీలావతి, అమ్మాజీ తదితలు పాల్గొన్నారు.

పరవాడ : కేంద్ర ప్రభుత్వం ఇటీవల అమలులోకి తెచ్చిన నాలుగు లేబర్‌కోడ్స్‌ను తక్షణమే ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం పరవాడ సినిమాహాల్ జంక్షన్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ కార్మికులు ఎన్నో పోరాటాలతో సాధించుకున్న అనేక చట్టాలను రద్దు చేసి లేబర్‌కోడ్స్‌ను తీసుకురావడం దారుణమన్నారు. కార్మికులకు వినాశకరమైన ఈ నిర్ణయాన్ని వెంటనే కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక సంఘాలతో చర్చించకుండా ఏకపక్షంగా లేబర్‌కోడ్స్ అమలులోకి తేవడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కె.నాయుడు, అప్పారావు, శ్రీను, సత్తిబాబు, లచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.



అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న జీజీ.కళాశాల అధ్యాపకులు



ముంచంగిపుట్టులో ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



చింతపల్లిలో అంబేడ్కర్‌కు నివాళి..

రాజ్యాంగ స్ఫూర్తి.. ప్రజాస్వామ్య దీప్తి

▸ రాజ్యాంగ దినోత్సవంలో వక్తలు

పాడేరురూరల్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): ప్రపంచంలోనే మన రాజ్యాంగం స్ఫూర్తిగా నిలుస్తుందని వక్తలు అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవం జరిగింది. కెమిస్ట్రీ అధ్యాపకురాలు సీహెచ్.రమాదేవి ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత, భారతరత్న అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగం భారతీయుల పవిత్ర గ్రంథం అన్నారు. దానిని ప్రతీ ఒక్కరూ అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వర్మ, రమణ, క్రాంతి కుమార్, లక్ష్మి, అరుణ్‌కుమార్, రాంబాబు, రమణకుమార్, మహేశ్, పడాల్, రవీనా, సంజీవరావు, రత్నకుమారి పాల్గొన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం ఎస్.విశ్వప్రసాద్ అధ్యక్షతన చేపట్టిన రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులతో రాజ్యాంగంపై ప్రతిజ్ఞ చేయించారు. వ్యాసరచన, క్విజ్, ప్రోజెక్టు వర్క్‌లు, డ్రాయింగ్ పోటీలలో విజేతలైన విద్యార్థులకు ఆయన బహుమతులు అందించారు. విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసా దరావు, కన్నయ్య, కేశవరావు, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ డిగ్రీకళాశాల్లో ప్రిన్సిపాల్ డాక్టర్.వనుము చిట్టబ్బాయి ఆధ్వర్యంలో వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులను అందించారు. వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్.టీఎస్.రసూల్, పి.కోటేశ్వరరావు, వి.రమేశ్‌బాబు, ఎ.మురళీధరరావు, పి.సౌజన్య, డి.గణేష్, జి.దామోదరరావు, ఎన్‌ఎస్‌ఎస్ జిల్లా నోడల్ ఆఫీసర్ జి.గౌరీశంకరరావు, అచ్యుత్, గోవిందరాజు, కె.అప్పలనాయుడు, చంద్రశేఖర్, బాంబ్సెప్ రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్.భీమ్‌సుందర్, సీపీఎం నాయకులు పి.అప్పలనర్స, మేనక, వై.కుమార్ తదితరులు పాల్గొన్నారు. గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆదివాసీ జేఏసీ జిల్లా కన్వీనర్ రామారావు దొర అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జీఎస్‌యూ నాయకులు బి.మాధవరావు, ఎం. బాబూజీ, ఎస్.అప్పారావు తదితరులు పాల్గొన్నారు. పాడేరు ఐటీడీఏ కార్యాలయంలో ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి(పీవీటీజీ) వెంకటేశ్వరరావు అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు ఐటీడీఏ ఏవో హేమలత, ఐటీడీఏ గ్యాస్ మేనేజర్ శ్రీనివాస్, డీఎంహెచ్‌వో డాక్టర్.కృష్ణమూర్తి నాయక్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చింతపల్లి: ప్రపంచ దేశాలకు భారత రాజ్యాంగం ఆదర్శమని స్థానిక ఎంపీపీ కోరాబు అనుషాదేవి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయం, గిరిజన సంక్షేమశాఖ బాలుర ఆశ్రమ పాఠశాల-1, కృష్ణాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేడ్కర్ చిత్రపటం, విగ్రహానికి ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సీహెచ్ సీతామహాలక్ష్మి, ఎంఈవో పీటీవీవీవీ ప్రసాద్, ఎంఈవో-2 బోడం నాయుడు, హెచ్‌ఎం సాగిన రామరాజు పాడాల్ పాల్గొన్నారు.

కొయ్యూరు: స్థాయి అధికారుల నుంచి క్రింది స్థాయి సిబ్బంది వరకు రాజ్యాంగ బద్ధంగా విధులు నిర్వహించాలని స్థానిక ఎంపీడీవో జీడీవీ ప్రసాదరావు పేర్కొన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో సిబ్బంది, అధికారులు ప్రతిన బూనారు. అనంతరం అంబేడ్కర్ విగ్ర హానికి ^ని వాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధిసిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కొయ్యూరులో ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపీడీవో, అధికారులు

గూడెంకొత్తవీధి: మండలంలోని రింతాడ గిరిజన సంక్షేమశాఖ బాలికల ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం రాజ్యాంగం ప్రాముఖ్యతను ప్రధానోపాధ్యాయులు సుమిత్ర వివరించారు. అనంతరం ఉపాధ్యాయులు హెచ్‌ఎంను ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు చల్లంగి సన్యాసిరావు, సరోజిని, పాపాయమ్మ, నాగమణి, వరలక్ష్మి, గంగాభవాని, డిప్యూటీ వార్డెన్ రామలక్ష్మి పాల్గొన్నారు.

సీలేరు: సీలేరులో స్థానిక జెన్‌కో అధికారులు పోస్టాఫీసు వద్దగల అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా జెన్‌కో ఎసీఈ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగాన్ని అందరికీ ఆమోదయోగ్యంగా రచించారన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శంకరరావు ఆధ్వర్యంలో రాజ్యాంగదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కామర్స్ లెక్చరర్ శ్రీనివాస్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



రింతాడలో ప్రధానోపాధ్యాయినిని సన్మానిస్తున్న దృశ్యం

ముంచంగిపుట్టు: మండల కేంద్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు, విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ ఆశయ సాధన కమిటీ ప్రతినిధి రొబ్బ చంద్రశేఖర్, జీటీడబ్ల్యూ బాలుర పాఠశాల-1, 2 ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బి.శంకరరావు, కె.ఆదినారాయణ, సీహెచ్.ధనుర్జయ్, పి.గిరీశ్‌బాబు, ఎస్.నారాయణ, టి.చిన్న కొండ బాబు, కె.రాజారావు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



ఐటీడీఏలో అంబేద్కర్ చిత్రం పటానికి నివాళులర్పిస్తున్న ఏవో, అధికారులు

ఆకట్టుకున్న మాక్ పార్లమెంట్

పెదబయలు: రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని బుధవారం సీతగుంట ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాల-1లో విద్యార్థులు మాక్‌పార్లమెంట్‌ను నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు పలాసి పండన్న ఆధ్వర్యంలో విద్యార్థులు చేసిన ప్రసంగాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రజా ప్రతినిధులు పార్లమెంట్‌లో ప్రజల సమస్యలపై ఏ విధంగా చర్చిస్తారో, చట్టాలు, బిల్లులను ఎలా అమలు పరుస్తారనే అంశాలపై మాక్ పార్లమెంట్ నిర్వహించారు. ఈ ప్రదర్శనలో స్పీకర్‌గా ఆనంద్, ప్రధానమంత్రిగా గౌతం, ప్రతిపక్ష నాయకుడిగా భరత్‌కుమార్ వీరితోపాటు సభ్యులుగా పలువురు విద్యార్థులు పాల్గొని ప్రతిభను కనబరిచారు. ఈ సభా పర్వాన్ని వీక్షించిన ఉపాధ్యాయులు, గ్రామస్థులు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవికుమార్, బాలకృష్ణ, మందన్న, చిరంజీవి, సాధురాం, సంతోష్, పాల్గొన్నారు.



సీతగుంటలో నిర్వహించిన మాక్ పార్లమెంట్‌లో విద్యార్థులు

రైవాడ జలాశయంలో మరో మృతదేహం లభ్యం



మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందిస్తున్న సీఐ హిమగిరి

అనంతగిరి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): అరకు సీఐ హిమగిరి మండలంలోని జీనబాడు పంచాయతీ రైవాడ జలాశయం బోటురేవ్ ప్రదేశంలో ఆదివారం నాటుపడవ బోల్తాపడిన ఘటనలో ముగ్గురు గిరిజన యువకులు మృత్యువాత పడిన విషయం తెలిసిందే.వీరిలో గంజాయి జీవన్ మృతదేహం ఆదివారం లభించింది. మంగళవారం గాలి అప్పలరాజు మృతదేహం లభ్యంకాగా, బుధవారం డెబర రమేశ్ మృతదేహం లభించింది. ఈ గాలింపు చర్యల్లో ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలతో కలిసిఅరకు సీఐ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు సీఐ ఆర్థిక సాయం

ఈ సందర్భంగా మృతుల కుటుంబాలు నిరుపేదల కావడంపై సీఐ హిమగిరి తన సొంత నిధుల నుంచి ఒక్కో కుటుంబానికి రూ.5వేల చొప్పున అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. మృత దేహాల వెలికితీతలో తహసీల్దార్ వీరభద్రచారి, సీఐ, ఎస్‌ఐ డి.శ్రీనివాసరావు, రెవెన్యూ, పోలీసుశాఖ సిబ్బంది కృషిని టీడీపీ నాయకుడు సురేశ్, గిరిజనులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కరాటేలో సత్తాచాటిన ఈఎంఆర్‌ఎస్ విద్యార్థులు



పతకాలు సాధించిన విద్యార్థులు, నిర్వాహకులు

చింతపల్లి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఏకలవ్య నివాసానుబంధ ఆదర్శ పాఠశాల (ఈఎంఆర్‌ఎస్) విద్యార్థులు ఏపీ స్టేట్ చాంపియన్ షిప్ పోటీల్లో గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించినట్టు ప్రిన్సిపాల్ మనోజ్ కుమార్ తెలిపారు. ఇటీవల కాకినాడలో వివిధ స్థాయిల కరాటే పోటీలు జరిగాయన్నారు. పాఠశాలకు చెందిన ఎనిమిదోవ తరగతి చదువుతున్న పాడి జాస్మిని, కృష్ణప్రియలు అండర్ 14 కరాటే పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించారన్నారు. ఆరో తరగతి చదువుతున్న పాడి లోహిత్ కృష్ణ సిల్వర్ మెడల్ సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు లోవరాజు పాల్గొన్నారు.

1 నుంచి సార్వత్రిక పీఠం పరీక్ష ఫీజుల చెల్లింపునకు అవకాశం

పాడేరురూరల్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యా పీఠం (ఏపీవోఎస్‌ఎస్)ఆధ్వర్యంలో మార్చి 2026లో నిర్వహించే పది తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే అభ్యాసకులు డిసెంబరు 1వ తేదీ నుంచి 15వ తేదీ లోగా పరీక్ష ఫీజులను చెల్లించాలని డీఈవో పి.బ్రహ్మాజీరావు, ప్రభుత్వ పరీక్షల జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆర్.శశికుమార్ తెలిపారు. అభ్యాసకులు ఏపీ ఆన్‌లైన్ సేవా కేంద్రం, ఆన్‌లైన్ పేమెంట్ గేట్‌వే ద్వారా గాని చెల్లించాలన్నారు.


బ్యాంకింగ్ కోర్సులతో భవిష్యత్తుకు పునాది



ఇండస్ట్రియల్ విజిట్‌లో భాగంగా గ్రామీణ బ్యాంకు వద్ద విద్యార్థులు

కొయ్యూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీసు, ఇన్సూరెన్సు కోర్సులు విద్యార్థుల భవిష్యత్తుకు అం డగా నిలుస్తాయని స్థానిక గ్రామీణ బ్యాంకు మేనేజర్ గణేశ్ సూచించారు. బుధవారం బీఎఫ్‌ఎస్‌ఐ ఒకేషనల్ కోర్సు ఇండస్ట్రియల్ విజిట్‌లో భాగంగా స్థానిక గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల-1 కు చెందిన 9, 10 వ తరగతి విద్యార్థులు స్థానిక గ్రామీణ బ్యాంకును సందర్శించారు. బ్యాంకింగ్ లావాదేవీలు, రుణాలు, ఇన్సూరెన్సు, లాకర్ ఉపయోగాలపై బ్యాంకు మేనేజర్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. శిక్షకుడు (విటి) మాకిరెడ్డి శ్యామ్, బ్యాంకు సిబ్బంది, హెచ్‌ఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

'క్వారీలో అనుమతుల మేరకే తవ్వకాలు'



జి. నిట్టాపుట్టులోని క్వారీని పరిశీలిస్తున్న మైనింగ్ అధికారులు

జి.మాడుగుల, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని సింగర్ల పంచాయతీ జి.నిట్టాపుట్టు సమీపంలో నల్లరాయి క్వారీలో అనుమతుల మేరకే తవ్వకాలు చేపట్టినట్లు జిల్లా గనులు, భూగర్భ శాఖ అధికారి ఎం.ఆనంద్ తెలిపారు. ఇటీవల క్వారీ నిర్వహణపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో బుధవారం ఆయన విజయనగరం ప్రాంతీయ నిఘా విభాగం అసిస్టెంట్ జియాలజిస్ట్ ఎస్‌పీకే మల్లేశ్వరరావుతో కలిసి క్వారీలో తనిఖీలు చేపట్టారు. క్వారీ సంబంధిత రికార్డులను పరిశీలించి సక్రమంగానే ఉన్నట్లు గుర్తించినట్లు వారు తెలిపారు. మైనింగ్ అధికారులు, స్థానిక వీఆర్‌వో వి.సింహాచలం పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి: సీఐటీయూ

పాడేరురూరల్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): కార్మిక హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 11 జాతీయ కార్మిక సంఘాల పిలుపు మేరకు సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం పాడేరులో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు, సహాయ కార్యదర్శి ఎల్.సుందరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఈ నెల 22వ తేదీ నుంచి అమల్లోకి తెచ్చిన 4 కార్మిక కోడ్‌ల్లో శ్రామిక వ్యతిరేకతనే నిండి ఉన్నాయన్నారు. ఇవి పూర్తిగా కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా రూపొందించినట్టు ఆరోపించారు. వెంటనే వీటిని రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక యూనియన్ నాయకులు ముత్యాలమ్మ, రాజు తదితరులు పాల్గొన్నారు.



సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసనలో కార్మికులు

రైతును రాజును చేయడమే ప్రభుత్వం లక్ష్యం

▸ జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్

అనంతగిరి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): రైతును రాజును చేసేందుకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతిహామీనీ నేరవెర్చందుకు సిద్ధంగా ఉందని జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్ అన్నారు. మండలంలోని ఎగువశోభ పంచాయతీ కింద భీసుపురం గ్రామంలో బుధవారం టీడీపీ మండల అధ్యక్షుడు సోవేరి సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించిన రైతన్న-మీకోసం కార్యక్రమంలో కిడారి పాల్గొన్నారు. పొలాల వద్దకు వెళ్లి వరిచేలు కోతకోస్తున్న గిరిజన మహిళలను ఆప్యాయంగా పలకరించి, సాగు, దిగుబడి తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రైతులకు ముందస్తుగానే పెట్టుబడి సాయం కింద అన్నదాత సుఖీభవం రెండోవిడత నగదు జమ చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకు దక్కుతుందన్నారు. మండల ప్రధాన కార్యదర్శి గాలి నరేంద్ర, లేబర్ వెల్ఫేర్ డైరెక్టర్ ఎమ్.జోగులు,పార్టీ మండల మండల అధ్యక్షుడు ఎ.బుజ్జిబాబు, నాయకులు టి.ఆనందరావు, మట్టం శ్యామ్, పి.నిర్మల, బి.లక్ష్మణరావు, జి.రమేశ్, సుందరరావు, కృష్ణ, రంజిత్, దయానిధి, పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి పెద్దపీట: ఏఎంసీ చైర్‌పర్సన్ ఊర్మిళ

చింతపల్లి: రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీటవేస్తోందని స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ(ఏఎంసీ) చైర్‌పర్సన్ కిల్లో ఊర్మిళ అన్నారు. బుధవారం కొత్తపాలెంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ మాట్లాడుతూ ఎన్నికల్లో హామీ మేరకు అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు కిల్లో పూర్ణచంద్రరావు, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



పథకాల వివరాల ప్రతులతో ఏఎంసీ చైర్‌పర్సన్ కిల్లో ఊర్మిళ, రైతులు



పొలంలో రైతులతో మాట్లాడున్న జీసీసీ చైర్మన్ శ్రావణ్‌కుమార్

పాడేరురూరల్: గిరిజన రైతులు ఆధునిక పద్ధతులతో పంటలు సాగు చేసి అధిక దిగుబడి సాధించాలని టీడీపీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి బొర్రా విజయరాణి, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షుడు, పాడేరు పీ ఏసీఎస్ చైర్మన్ డప్పోడి వెంకటరమణ కోరారు. రైతన్న మీకోసం కార్యక్రమం బుధవారం ఇరడాపల్లి పంచాయతీ రాయిగెడ్డలో వ్యవసాయశాఖ ఏడీ బి.ప్రభాకర్ ఆధ్వర్యంలో చేపట్టారు. టీడీపీ నాయకులు ఆర్.కొండబాబు, ఎల్.పార్వతమ్మ, తడిప్ప ల వెంకటకుమారి, రాజేశ్, కె.వెంకటేశ్వర్లు, ఏవో లకే రవీంద్రబాబు పాత్రుడు, ఏఈవో మఠం సూర్యనారాయణనాయుడు, వీహెచ్‌ఏ కె.గణపతి, ఐసీఆర్‌పీసీఎన్‌ఎఫ్ ఎం. ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

జి.మాడుగుల: అభివృద్ధి పథకాలు అందిపుచ్చుకోవాలని టీడీపీ నేతలు కోరారు. బుధవారం జి.మాడుగుల పంచాయతీ ఉరుము గ్రామాన్ని సందర్శించారు. అన్నదాత సుఖీభవ లబ్ధిపొందని అర్హులు సచివాలయాల్లో వెళ్లి సరిచేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీసెల్ ఉపాధ్యక్షుడు చిట్టిబాబు, నాయకులు అప్పారావు, నాగబ్బాయి, నారాయణరాజు, పిన్నయ్యదొర, భీంబాబు, లక్ష్మణరావు, మత్స్యరాజు, లక్ష్మణరావు, అప్పన్నదొర, నితిన్‌కుమార్ పాల్గొన్నారు.

కాఫీ రైతులకు వెన్నుదన్నుగా జీసీసీ : చైర్మన్ కిడారి

అనంతగిరి, నవంబరు 26: రైతులు దళారులను నమ్మిమోసపోకుండా కాఫీ పంటను జీసీసీకే విక్రయించాలని జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్ సూచించారు. మండలంలోనిఎగువశోభ పంచాయతీ భీసుపురం కాఫీతోటల వద్ద గిరిజన రైతులతో మాట్లాడారు. అరకు కాఫీకి ప్రపంచస్థాయిలో గుర్తింపు తెచ్చింది ముఖ్యమంత్రి చంద్రబాబు అని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, గిరిజన సంక్షేమశాఖ మంత్రి సంధ్యారాణి కాఫీ పంటకు గిట్టుబాటు ధరలు కల్పించారన్నారు. ఈ ఏడాది జీసీసీ కాఫీ అరబికా పార్చిమెంట్ రూ.450, అరబికా చెర్రీ రూ. 270, రోబస్టా చెర్రీ రూ.170 కొనుగోలు చేస్తుందన్నారు. దేశవిదేశాల్లో ఖ్యాతి పెంపొందించేలా అరకు కాఫీతోపాటుగా నాణ్యమైన అటవీ ఉత్పత్తులు సాధించేలా కృషిచేస్తున్నామన్నారు.

చిరు వ్యాపారుల సమస్య పరిష్కారానికి కృషి

భీసుపురం కాఫీతోటల వద్ద వ్యూపాయింట్ నిర్మాణం చేపడితే ఎన్నోఏళ్లుగా ఇక్కడ కాఫీ పౌడర్, కాఫీని అమ్ముకుని జీవనం సాగిస్తున్న సుమారు 100 కుటుంబాలకు మేలు చేకూరుతుందంటూ స్థానిక వ్యాపారులు వినతి పత్రమిచ్చారు. కలెక్టర్ దినేశ్‌కుమార్, ఏపీఎఫ్‌డీసీ నేరుగా కలిసి అభివృద్ధికి కృషిచేస్తామని కిడారి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోటీడీపీ మండల అధ్యక్షుడు ఎస్.సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి జి.నరేంద్ర, జీసీసీ బ్రాంచ్ మేనేజర్ ఎల్.దమోదర్, అకౌంటెంట్ అప్పన్నదొర, అప్పలస్వామి, ముత్యాలు, శ్యామ్, రమేశ్, నగేశ్, బొంజుబాబు, రాజేశ్, తదితరులు పాల్గొన్నారు.

బాలికలకు ఆరోగ్యంపై అవగాహన అవసరం

పాడేరురూరల్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): కౌమార దశ బాలికలకు ఆ రోగ్యంపై అవగాహన అవసరమని స్థానిక ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.డి.హేమలతా దేవి అన్నారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలల్లోని విద్యార్థినులకు ఆరోగ్యం, పోషకాహారం, విలువలతో కూడిన విద్యపై అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ఇందులో భాగంగా జి.మాడుగుల మండలంలోని బంధవీధి బాలికల ఆశ్రమ పాఠశాలలో ఆరోగ్యం, సామాజిక అంశాలపై మంగళ, బుధవారాలు సమావేశం నిర్వహించామన్నారు. కౌమార దశలో బాలికలు రుతుస్రావ సమయంలో పరిశుభ్రత, సమతుల ఆహారం తీసుకోవడంపై వివరించామన్నారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూ డీడీ పరిమళ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్.వివేక వర్ధిని పాల్గొన్నారు.

విద్యార్థినులు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలి: ఇన్‌చార్జి జేసీ



మాక్‌పార్లమెంట్‌లో ప్రతిభను చూపిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందిస్తున్న ఇన్‌చార్జి జేసీ శ్రీపూజ

పాడేరురూరల్: రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు చక్కటి భవిష్యత్తును నిర్మించుకోవాలని జిల్లా ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ అన్నారు. పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థుల శాసన సభ నమూనా సమావేశంలో పాల్గొని ఉత్తమ ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులకు ఆమె బుధవారం ప్రశంసాపత్రాలు, మెడల్స్ అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో మూడు నియోజకవర్గాలలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, వక్తృత్వ పోటీలను నిర్వహించామన్నారు. ప్రథమ స్థానం పొందిన ముగ్గురు ముఖ్యమంత్రి సమక్షంలో మాక్ అసెంబ్లీలో పాల్గొనే అవకాశం దక్కిందన్నారు. మిగిలిన ముగ్గు నవ్యశ్రీ, రంపచోడవరానికి చెందిన లక్ష్మీ కాంతరెడ్డి, కొయ్యూరులోని ఎస్.హేమంత సాయి, అరకుకు చెందిన సంబాన దే దీప్య, సీదరి సందీప్‌కు ప్రశంసా పత్రాలు అందించామన్నారు.డీఈ వో పి.బ్రహ్మాజీరావు, కరణం సూర్యకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడ్ని నియమించరూ...

గూడెంకొత్తవీధి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మొండిగెడ్డ పంచాయతీ కొండపల్లిపాడు ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిని నియమించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ, స్థానిక పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయుడు నూకరాజు నెల రోజుల క్రితం పదవీ విరమణ పొందారన్నారు. అప్పటినుంచి వేరే ఉపాధ్యాయుడిని నియమించలేదన్నారు. ప్రస్తుతం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మినహా విద్యాబోధన అందడంలేదన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు అడపా సత్తిబాబు, బోయిన రామారావు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలలో ఘనంగా వైట్ కోట్ ధారణ



ఎంబీబీఎస్ ప్రవేశాలు పొందిన విద్యార్థులతో ప్రిన్సిపాల్, అధ్యాపకులు

పాడేరురూరల్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వ మెడికల్ కళాశాలలో బుధవారం ఎంబీబీఎస్ ప్రథమ సంవత్సర బ్యాచ్ వైద్య విద్యార్థులు ఘనంగా వైట్ కోట్ ధారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.డి.హేమలతా దేవి, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్.లక్ష్మీకుమారి, డాక్టర్.పావరత్నం పాల్గొని మాట్లాడారు. మాట్లాడుతూ విద్యార్థులకు వైట్ కోట్లు ధరింపజేసి వైద్య వృత్తిలోకి వారి ప్రవేశాన్ని అధికారికంగా ప్రారంభించామన్నారు. అనంతరం చార్వాక మహర్షి సూచించిన సేవా భావం, నీతి, మానవత్వం, బాధ్యతలతో వైద్య వృత్తిని కొనసాగించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, వైద్య విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాల ఆక్రమణ

పాడేరురూరల్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): పాడేరులో ఆక్రమణలకు గురవుతున్న ప్రభుత్వ భవన స్థ లాలను కాపాడాలని పెసా చట్టం డివిజన్ ఫోరం కన్వీనర్, బీజేపీ నాయకులు సల్లా రామకృష్ణ కోరారు. పాడేరు అంబేద్కర్ కూడలి సమీపంలోని పాత హోమియోపతి ఆసుపత్రి స్థలాన్ని కొందర ఆక్రమించేందుకు సిద్ధమవుతున్నారన్నారు. ఇప్పటికే ప్రధాన రహదారుల్లోని ప్ర భుత్వ స్థలాలు ఆక్రమణలకు గురయ్యాయి. కలెక్టర్ స్పందించి ప్రభుత్వ భవనాల భూములను కాపాడాలని ఆయన కోరారు.



ఆక్రమించిన హోమియో ఆస్పత్రి స్థలాన్ని చూపుతున్న బీజేపీ నేత రామకృష్ణ

మెరుగైన వైద్య సేవలు అందించకుంటే చర్యలు: డీఎంహెచ్‌వో

హుకుంపేట, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): వైద్య సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందించకపోతే కఠిన చర్యలు తప్పవని డీఎంహెచ్‌వో కృష్ణమూర్తి నాయక్ హెచ్చరించారు. బుధవారం హుకుంపేట, ఉప్ప ఆరోగ్య కేంద్రాలను ఆయన సం దర్శించారు. రికార్డులను పరిశీలించి అక్కడ అందుతున్న సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో గర్భిణులు, బాలింతల ఆరోగ్య పరిస్థితి తెలుసుకోవాలని సిబ్బందికి సూచించారు. శిశు మరణాలు జరగకుండా చర్యలు తీ సు కోవాలన్నారు. ప్రస్తుత శీతాకాల సీజన్‌లో పిల్లలు న్యుమోనియా బారిన పడే అవకాశం ఉందన్నారు. జ్వరమొస్తే ఆరోగ్య కేంద్రానికి వచ్చి చికిత్స పొందాలని గిరిజనులకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు.



హుకుంపేటలో రికార్డులు పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో కృష్ణమూర్తి నాయక్

ఘనంగా సుబ్రహ్మణ్య షష్ఠి

సీలేరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి):సీలేరులో బుధవారం ఘనంగా సుబ్ర హ్మణ్య షష్ఠి వేడుకలు నిర్వహించారు. అయ్యప్ప భక్తులు పాలకావిడులతో ఊరేగింపుగా బయలుదేరి అయ్యప్ప ఆలయానికి చేరుకున్నారు. అనంతరం భక్తులు సుబ్రహ్మ మణ్య స్వామికి పాలాభిషేకం నిర్వహించారు. స్థానిక శివాలయంలో సుబ్రహ్మణ్య స్వామికి అభిషేకాలు నిర్వహించారు.



పాలకావిడిలతో మాలధారులు


మురుగు నీరు పారుతున్న రోడ్డుపై నుంచే నడిచి వెళ్తున్న మహిళలు

ప్రధాన రహదారిపైనే మురుగు

- వాహన చోదకులు, స్థానిక ప్రజల అగచాట్లు
- దయనీయంగా లక్ష్మీపురం రోడ్డు
- పట్టించుకోని అధికారులు, పాలకులు

మండల కేంద్రంలోని లక్ష్మీపురం రహదారి అధ్వానంగా తయారైంది. ఈ రోడ్డుపైనే నివాసాల నుంచి వచ్చే మురుగునీరు పారుతోంది. ఇది రోజుల తరబడి నిలిచిపోతోంది. దీంతో భరించలేని దుర్వాసన వెదజల్లుతోంది. అలాగే వాహన చోదకులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది.

చోడవరం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): లక్ష్మీపురం రహదారి మీదుగా లక్ష్మీపు రం గ్రామస్థులతో పాటు బాలాజీనగర్, ద్వారకానగర్, టీచర్స్ కాలనీ, న్యూశాంతి నగర్, సిటిజన్ కాలనీ అనేక కాలనీవాసులు రాకపోకలు సాగిస్తుంటారు. ఈ రహదారిలో స్థానిక కోనాం అతిథి గృహం సమీపంలోని నివాస గృహాల నుంచి మురుగునీరు నేరుగా కాలువ నుంచి రహదారిపైకి వచ్చేస్తున్నది. ఈ మురుగునీరు పోయేందుకు అవసరమైన కాలువలు లేకపోవడంతో రహదారిపైకి వచ్చి చేరుతోంది. దీంతో తారు రోడ్డు దెబ్బతింటున్నది. ఏడాది క్రితం వేసిన రోడ్డు, ఈ మురుగునీటి ప్రవాహం ధాటికి క్రమంగా దెబ్బతిని, నామరూపాల్లేని విధంగా తయారైంది. తారురోడ్డు పూర్తిగా దెబ్బతినక ముందే పంచాయతీ అధికారులు స్పందించి మురుగునీరు పోయేందుకు ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేయాలని వాహన చోదకులు, ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

నేడు రాచపల్లిలో గ్రామసభ


మాట్లాడుతున్న ఆర్డీవో రమణ

మాకవరపాలెం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రాచపల్లి సర్వే నంబరు 737లో ఎంజాయ్‌మెంట్ సర్వే రిపోర్ట్ కోసం గురువారం గ్రామసభ నిర్వహిస్తామని ఆర్డీవో వీవీ.రమణ తెలిపారు. బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాచపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నంబరు 737లో 410 ఎకరాల భూమిలో అనుభవంలో ఉన్న రైతులను గుర్తించేందుకు రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించారన్నారు. దీని ప్రకారం ఎంజాయిమెంట్ సర్వే రిపోర్టు గ్రామసభలో ఆమోదం కోసం రాచపల్లి సచివాలయం వద్ద గ్రామసభ ఏర్పాటు చేశామన్నారు. ఇందుకోసం గ్రామంలో దండోరా కూడా వేయించామన్నారు. సాగులో ఉన్న రైతులు గురువారం ఉదయం 10.30 గంటలకు గ్రామ సచివాలయం వద్దకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బి.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు నేరం


సబ్ కలెక్టర్ కార్యాలయంలో చర్చిస్తున్న అధికారులు

నర్సీపట్నం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరమని అధికారులు స్పష్టం చేశారు. లింగ వివక్షతపై ప్రజల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో బుధవారం పీసీ ఎన్‌డీటీపై సమావేశం నిర్వహించారు. లింగ నిర్ధారణ చట్టంపై అవగాహన అవసరమని, లింగ సమానత్వం, ఆడ పిల్లలను రక్షించుకోవడం అవసరమని ఈ సందర్భంగా అధికారులు చర్చించారు. డివిజన్‌లో 29 స్కానింగ్ సెంటర్లు ఉండగా, అందులో ప్రైవేటు సెంటర్లు 20 ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ జ్యోతి, రెవెన్యూ, పోలీసులు అధికారులు పాల్గొన్నారు.

కాంప్లెక్స్‌లో దుకాణాల టెండర్ రద్దు చేయండి


అనకాపల్లిలో ఆర్టీసీ అధికారులకు ఫిర్యాదు అందచేస్తున్న సీపీఐ నేత అప్పలరాజు

చోడవరం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ కాంప్లెక్స్ దుకాణాల సముదాయంలో దుకాణాలకు నిర్వహించిన టెండర్‌ను రద్దు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు అనకాపల్లి ఆర్టీసీ ఉన్నతాధికారులకు బుధవారం ఫిర్యాదు చేశారు. అధికంగా ఆదాయం వచ్చే అవకాశం ఉన్నప్పటికీ, కాంట్రాక్టర్‌కు లబ్ధి చేకూరేలా చేసినందున తక్షణమే ఈ టెండరు రద్దు చేయాలన్నారు. అలాగే ఈ వ్యవహారంపై విచారణ చేపట్టాలని కోరారు. టెండర్ నిర్వహణలో చోటు చేసుకున్న తప్పులను సరిదిద్ది, సంస్థకు ఆదాయం పెరిగేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో అధికారులు పారదర్శకంగా వ్యవహరించలేదని, ఇందులో అవినీతి చోటు చేసుకుందని, దీనికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆర్టీసీ అధికారుల తీరుపై ఆందోళనకు దిగుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వియ్యపురాజు, నరాలశెట్టి తదితరులు పాల్గొన్నారు.

నానో యూరియాపై రైతులకు అవగాహన


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏవో సోమశేఖర్

కె.కోటపాడు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మేడిచెర్ల గ్రామంలో నానో యూరియా వాడకంపై బుధవారం రైతులకు అవగాహన కల్పించారు. ఈ యూరియా వల్ల రైతులకు నాణ్యమైన దిగుబడులు రావడమే కాకుండా పెట్టుబడి ఖర్చు కూడా తగ్గుతుందని మండల వ్యవసాయాధికారి సోమశేఖర్ తెలిపారు. నానో యూరియాను డ్రోన్‌ల ద్వారా కూడా పిచికారీ చేసుకోవచ్చన్నారు. దీనివల్ల సమయం, ఖర్చు తగ్గడమే కాకుండా వరి ఆకుల ద్వారా యూరియాను తీసుకొని మొక్కలు వినియోగించుకుంటాయన్నారు. ఈ డ్రోన్‌లను రైతులకు అందుబాటులో ఉంచేందుకు ప్రతి మండలంలో ఒక గ్రూప్ ఏర్పాటు చేసి 80 శాతం రాయితీపై ప్రభుత్వం అందిస్తున్నదన్నారు. అలాగే రైతన్న మీ కోసం కార్యక్రమం ఉద్దేశాలను వివరించి అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌వో గౌరీశంకర్, వీఏఏ జనార్ధన్, ఆత్మ అసిస్టెంట్ టెక్నాలజీ మేనేజర్ హేమ, ప్రకృతి వ్యవసాయం అధికారులు రాముడు, తులసీ, భాస్కర్, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా సుబ్రహ్మణ్య షష్ఠి వేడుకలు

సుబ్రహ్మణ్య షష్ఠిని బుధవారం ఘనంగా నిర్వహించారు. పలు ఆలయ ప్రాంగణాల్లో సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అలాగే కల్యాణ వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. వేకువ జాము నుంచే ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

చోడవరం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని స్వయంభూ గౌరీశ్వరాలయ ప్రాంగణంలో వల్లీ సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో బుధవారం సుబ్రహ్మణ్యస్వామి షష్ఠి వేడుకలు ఘనంగా జరిగాయి. అర్చకులు చలపతి ఆధ్వర్యంలో స్వామివారి దంపతులను ఊరేగింపుగా తీసుకువచ్చి కల్యాణ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారీగా జంటలు తరలివచ్చి వేడుకల్లో పాల్గొన్నారు, అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నసమారాధన నిర్వహించారు. ఈ వేడుకల్లో శివాలయం కమిటీ చైర్మన్ గూనూరు సురేశ్, సభ్యులు పాల్గొన్నారు.

మాడుగులలో...

మాడుగుల: స్థానిక పార్థసారథి ఆలయం సమీపంలోని సుబ్రహ్మణ్యస్వామి షష్ఠి మహోత్సవ కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. నిర్వాహకుడు దుక్కా రమణారెడ్డి, సత్యవతి దంపతుల ఆధ్వర్యంలో వేకువజాము నుంచే ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అలాగే నూతనంగా నిర్మించిన ఆలయంలో రాత్రి 7 నుంచి విల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి కల్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకు ముందు మధ్యాహ్నం 12 గంటల నుంచి ఆలయ ప్రాంగణంలో అన్న సమారాధన ఏర్పాటుచేశారు.


కల్యాణ వేడుకలకు తరలివచ్చిన భక్తజనం

సుబ్రహ్మణ్య స్వామి వేడుకల్లో పాల్గొన్న దంపతులు... (ఇన్‌సెట్‌లో) పూజలు అందుకున్న స్వామివారు

రావికమతంలో...

రావికమతం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొత్తకోట గ్రామంలో శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో బుధవారం షష్ఠి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం గ్రామ పురవీధుల్లో స్వామివారి పల్లకీ ఊరేగింపును నిర్వహించిన అనంతరం రాత్రి స్వామివారికి వార్షికోత్సవ కల్యాణ మహోత్సవాన్ని ఏర్పాటు చేశారు. ఆలయం వద్ద ఉన్న పుట్టలో భక్తులు పాలుపోసి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామానికి చెందిన పెనుగొండ వెంకటేశ్, సురేఖ, వంశీ, గుప్తలక్ష్మి, కీర్తన దంపతులతో ఈ మహోత్సం నిర్వహించారు. అంతకముందు భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కోట నీలవేణి, డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ గుమ్ముడు సత్యదేవ, టీడీపీ నాయకులు కోట గోవిందరావు, నీలం శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.


జోగుంపేట పాఠశాలలో ప్లాస్క్ ఏర్పాటు చేయాలని కోరుతున్న ఆదివాసీలు

ఉత్సాహంగా రాజ్యాంగ దినోత్సవం

మాకవరపాలెం/నాతవరం/రావికమతం/మాడుగుల/కె.కోటపాడు/దేవరాపల్లి/చీడికాడ, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగ దినోత్సవాన్ని బుధవారం ఉత్సాహంగా నిర్వహించారు. జిల్లాలోని మాకవరాపెలెం, నాతవరం, రావికమతం, మాడుగుల, కె.కోటపాడు, దేవరాపల్లి, చీడికాడ మండలాల్లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు అధికారులు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తూటిపాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడ్డారు. ఈ కార్యక్రమంలో తూటిపాల, కస్తూర్బాగాంధీ పాఠశాల ఉపాధ్యాయులు కోసూరు రాము, త్రివేణి, టీడీపీ నేత రమణ తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ నాగేశ్వరరావు పాల్గొన్నారు. అలాగే తాండవ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కరక సత్యనారాయణ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సత్యశ్రీనివాసుతో కలిసి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పీఏసీఎస్ ఛైర్మన్ అవిరెడ్డి మాణిక్యం, మాజీ ఎంపీపీ ఎన్.విజయ్‌కుమార్, ఎస్ఐ తారకేశ్వరరావు, డిప్యూటీ తహశీల్దార్ వాసు, ఏవో పార్థసారధి, ఐసీడీఎస్ అధికారులు విజయకుమారి, సూర్యప్రభ టీడీపీ నాయకులు సీతారామ్మూర్తి, చింతకాయల శ్రీనువాసు, సామర్ల రామారావు పాల్గొన్నారు. కొత్తకోటలో దళిత బహుజన సంఘ ఉమ్మడి జిల్లా కన్వీనర్ మల్లేటి రాజు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు పూడి దేవ, అంబేడ్కర్ సంఘ సభ్యులు బి.బుల్లిబాబు, పూడి అప్పారావు, కేవీపీఎస్ నాయకులు పూడి అర్జున యూత్ సభ్యులు నెల్లూరి ప్రసాద్, బంగా మహేశ్ పాల్గొన్నారు. మాడుగుల అంబేడ్కర్ కాలనీలోని దళిత బహుజన సంఘ ఆధ్వర్యంలోఅంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మరువాడ ఈశ్వరావుతో పాటు పలువురు పాల్గొన్నారు. కె.కోటపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. హెచ్‌ఎం ఎస్.వి.పద్మావతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంబేడ్కర్ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు హెచ్‌ఎం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఈవీ.భవానీ, బీవీ.రామలక్ష్మి, ఎం.మురళీకృష్ణ, కె.ఈశ్వరరావు పాల్గొన్నారు.

దేవరాపల్లి నాలుగు రోడ్ల కూడలిలో అంబేడ్కర్ విగ్రహానికి మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, ఎస్ఐ పి.సత్యనారాయణ, సర్పంచ్ పెంటమ్మ, దళిత సంఘాల నాయకులు పూలమాల వేసి జోహార్లు అర్పించారు. చీడికాడ మండల పరిషత్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి ఎంపీపీ జయమ్మ, ఎంపీడీవో హేమసుందర్రావు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏవో జీవీకె.శ్రీనివాసరావు, సర్పంచ్ కొల్లి సూరినాయుడు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.


మాకవరపాలెం: కేజీబీవీలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న దృశ్యం


నాతవరంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎస్ఐ, అధికారులు, నాయకులు


రావికమతం మండలంలోని కొత్తకోటలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం


అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దళిత సంఘాలు

డ్రగ్స్ రహిత సమాజానికి కృషి చేయాలి

- డీఎస్పీ పి.శ్రీనివాసరావు



సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాసరావు

నర్సీపట్నం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నర్సీపట్నం డీఎస్పీ పి.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. నాశా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో మాదక ద్రవ్యాలపై బుధవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం వల్ల సమాజంపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. గంజాయి అమ్మినా, రవాణా చేసినా, సేవించినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. నేరం రుజువైతే పది నుంచి 20 సంవత్సరాల జైలు శిక్ష పడుతుందన్నారు. ఇటువంటి కేసుల్లో అత్యధింగా విద్యార్థుల ప్రమేయం కనిపించడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. వారి బంగారు భవిష్యత్తు అంధకారమవుతుందని, కుటుంబం రోడ్డున పడుతుందని డీఎస్పీ తెలిపారు. అలాగే ఉద్యోగ అవకాశాలు కోల్పోతారని వివరించారు. పోలీసులు వెరిఫికేషన్ సర్టిఫికెట్ ఇస్తేగాని ఉద్యోగాలు రావని స్పష్టం చేశారు. పట్టణ సీఐ గోవిందరావు మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి మెలగాలని, చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. ఎన్‌డీపీఎస్ కేసులు నమోదైతే జీవితం కోల్పోతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత న్యాయమూర్తి సన్నిబాబు, ప్రిన్సిపాల్ ఎస్.రాజు, డీవీడీ దాసు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల ఏర్పాటు చేయాలని ధర్నా


జడ్.జోగుంపేటలో నినాదాలు చేస్తున్న ఆదివాసీ బాలలు

రావికమతం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చీమలపాడు పంచాయతీ శివారు జడ్.జోగుంపేటలో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల ఏర్పాటు చేయాలని నేరేడుబంద ఆదివాసీలు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం గౌరవ అధ్యక్షుడు కె.గోవిందరావు మాట్లాడుతూ రావికమతం, రోలుగుంట మండలాల పరిధిలోని 80 గిరిజన గ్రామాలు ఉన్నాయని, ఆయా గ్రామాల ఆదివాసీ పిల్లలకు సరైన విద్యా సౌకర్యాలు లేవని, దీంతో వారంతా విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు సౌకర్యం లేక నేరేడుబంద, జీలుగులోవ, పసువులబంద తదితర గ్రామాలకు చెందిన గిరిజన విద్యార్థులు ప్రతి రోజూ గుర్రాలపై వెళ్లి చదువులు సాగించాల్సి దుస్థితి దాపురించిందని వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి జడ్.జోగుంపేటలో గిరిజన ఆశ్రమ పాఠశాలను ఏర్పాటుచేసి రెండు మండలాలకు చెందిన 80 గ్రామాల గిరిజన విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం ప్రతినిధులు కిల్లో సూరిబాబు, పొట్టిదొర, పి.శరణం తదితరులు పాల్గొన్నారు.

చుక్కపల్లి హైస్కూల్‌లో మాక్ అసెంబ్లీ

చీడికాడ, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని చుక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠవాలలో విద్యార్థులు బుధవారం మాక్ అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఉపాధ్యాయులు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అలాగే అంబేడ్కర్ సేవలను కొనియాడారు. అనంతరం వక్తృత్వ, క్విజ్ పోటీలను నిర్వహించారు. మాక్ అసెంబ్లీలో నటించిన విద్యార్థులను పాఠశాల సిబ్బంది అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ మజ్జి సత్తిబాబు, ఏపీటీఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జీపీఏ.నాయుడు, ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.


మాక్ అసెంబ్లీ నిర్వహిస్తున్న విద్యార్థులు

మధ్యాహ్న భోజనం అమలు తీరు పరిశీలన

కె.కోటపాడు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎంఈవో-2 డీవీడీ ప్రసాద్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం భోజన పథకం నిర్వహణను పరిశీలించారు. కాగా, ఈ నెల 11న కె.కోటపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం సరిగా అమలు చేయలేదని నిర్వాహకులపై ఇద్దరు ఎంఈవోలు అసంతృప్తి వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. తాజాగా బుధవారం పాఠశాలకు వెళ్లి ఉడికించిన గుడ్డు, చిక్కి, బిరియానీ, ఆలుకుర్మాలను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి ఆహారాన్ని రుచి చూశారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం భోజనం పథకంపై విద్యార్థులను ప్రశ్నించగా, నాణ్యమైన భోజనం పెడుతున్నట్టు చెప్పడంతో సంతోషం వ్యక్తం చేశారు. రుచికరమైన భోజనం విద్యార్థులకు అందజేయాలని నిర్వాహకులకు ఆయన ఆదేశించారు.

బాలిక అదృశ్యంపై ఫిర్యాదు

ఎలమంచిలి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో 12 ఏళ్ల బాలిక కనిపించడం లేదంటూ ఆమె తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్ఐ సావిత్రి బుధవారం తెలిపారు. మంగళవారం రాత్రి ఇంటి తాళం పోవడంతో మందలించడంతో మనస్తాపంతో కుమార్తె వెళ్లిపోయినట్టు ఆమె తండ్రి ఫిర్యాదులో పేర్కొన్నారని చెప్పారు.

గౌరీపరమేశ్వరుల సారె ఊరేగింపు

మాడుగుల, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): కార్తీక మాస మహోత్సవాల్లో భాగంగా స్థానిక గణేశ్ కాలనీలోని ఆలయంలో గౌరీపరమేశ్వర్లకు భక్తులు బుధవారం సారె సమర్పించారు. పసుపు కుంకుమలతో పాటు వివిధ రకాల మిఠాయిలను గ్రామ పురవీదుల్లో ఊరేగింపుగా తీసుకువెళ్లి అమ్మవారికి సమర్పించారు.

రికార్డులు లేని ట్రాక్టర్లకు అపరాధ రుసుం

దేవరాపల్లి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో పోలీసులు, ట్రాన్స్‌పోర్టు అధికారులు బుధవారం ముమ్మరంగా వాహనాలను తనిఖీ చేశారు. ఈ క్రమంలో రికార్డులు లేకుండా వస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నారు. పర్మిట్, ఫిట్‌నెస్ లేకపోవడంతో రెండు ట్రాక్టర్లకు రూ.16 వేలు అపరాధ రుసుం విధించినట్టు అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ అమృత, ఎస్ఐ పి.సత్యనారాయణ తెలిపారు.

స్థానిక ఎన్నికల్లో వైసీపీ జెండా ఎగరాలి

మాజీ డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు

దేవరాపల్లి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి పంచాయతీలోనూ వైసీపీ జెండా ఎగరాలని, ఇందుకోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు పిలుపునిచ్చారు. మండలంలోని ముషిడిపల్లి గ్రామంలో వైసీపీ కార్యాలయాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వ పనితీరు ప్రజలకు తేట తెల్లమైందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షుడు బాబూరావు, జడ్పీటీసీ సభ్యుడు కర్రి సత్యం, ఎ.కొత్తపల్లి సర్పంచ్ చింతల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలలో మాక్ పార్లమెంట్

నర్సీపట్నం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మాక్ పార్లమెంట్ నిర్వహించారు. బుధవారం అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ శోభ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. తురకబడి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం అల్లు అప్పారావు ఆధ్వర్యంలో మాక్ పార్లమెంట్ నిర్వహించారు. విద్యార్థులకు రాజ్యాంగంపై అవగాహన కల్పించారు.

ఏబీవీపీ నూతన కార్యవర్గం

నర్సీపట్నం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) నర్సీపట్నం నూతన కార్యవర్గం ఎన్నిక బుధవారం ఏకగ్రీవంగా జరిగింది. పట్టణ కార్యదర్శిగా మణికంఠతో పాటు 26 మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ ముఖ్య ప్రచారక్ హరి, జిల్లా కన్వీనర్ యోగచంద్ర వివేక్ పాల్గొన్నారు.

గాంధీగ్రామంలో క్రీస్తురాజు వార్షికోత్సవం

చోడవరం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): గాంధీగ్రామంలో మంగళవారం రాత్రి క్రీస్తురాజు చర్చి వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఫాదర్ బెన్ని, మార్టిన్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ చర్చిల ఫాదర్లు పాల్గొన్నారు.

జాతీయస్థాయి యోగా పోటీలకు 11 మంది గురుకుల విద్యార్థినులు

పరవాడ, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : వచ్చే ఏడాది జనవరిలో మధ్యప్రదేశ్, మహారాష్ట్ర పశ్చిమ బెంగాల్‌లలో నిర్వహించనున్న అండర్-14, 17, 19 విభాగాల జాతీయస్థాయి యోగా పోటీలకు మండలంలోని తానాం ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన 11 మంది విద్యార్థినులు ఎంపికయ్యారు. ఇటీవల బాపట్ల జిల్లా చందులూరిలో ఎస్‌జీఫ్ ఆధ్వర్యంలో ఆయా విభాగాల్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాఠశాలకు చెందిన పదకొండు మంది విద్యార్థినులు సత్తా చాటి జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించినట్టు కోచ్ ఆంజనేయులు తెలిపారు. బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థినులను ప్రిన్సిపాల్ రమామోహిని, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ చంద్రకళ, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు. జాతీయస్థాయి పోటీల్లో కూడా సత్తా చాటాలని ఆకాంక్షించారు.

దూరవిద్య పరీక్షల్లో మాస్ కాపీయింగ్

... 5వ పేజీ తరువాయి

రెండు, మూడో సెమిస్టర్‌లతోపాటు 2019 నుంచి గత విద్యా సంవత్సరం వరకూ ఉన్న బ్యాక్‌లాగ్స్‌కు ఈ నెల 25 నుంచి పరీక్షలు నిర్వహిస్తోంది. ఇటు శ్రీకాకుళం నుంచి అటు గుంతకల్లు వరకూ 78 పరీక్షా కేంద్రాలను అధికారులు ఏర్పాటుచేశారు. ఈ పరీక్షలకు పది వేల మందికిపైగా హాజరవుతున్నారు. అయితే పరీక్ష కేంద్రాలుగా ఉన్న కొన్ని కళాశాలల యాజమాన్యాలు ప్రశ్నపత్రాలను లీక్ చేస్తున్నాయి. కొత్తవలసలోని ప్రగతి డిగ్రీ అండ్ పీజీ కాలేజీ నిర్వాహకులు డబ్బులు చెల్లించిన విద్యార్థులకు మాత్రమే ప్రశ్నపత్రాలను పంపినట్టు తెలిసింది. అదేవిధంగా వారందరినీ ప్రత్యేకంగా ఒక గదిలో కూర్చోబెట్టి పరీక్షలు రాయించినట్టు చెబుతున్నారు. విద్యార్థులు ఆయా ప్రశ్నలకు సమాధానాలు రాసిన వెంటనే మైక్రో జెరాక్స్‌లను అక్కడ నుంచి తీసుకువెళ్లేలా ఆయాలను ఏర్పాటుచేసినట్టు తెలిసింది. పరీక్ష ప్రారంభమైన గంట మాత్రం జాగ్రత్తగా ఉండాలని, ఆ తరువాత మైక్రోజెరాక్స్‌లు తీసుకుని రాసుకోవాలని చెప్పినట్టు చెబుతున్నారు. ఇకపోతే, ఇదే కాలేజీకి చెందిన బీపీఈడీ, ఎంపీఈడీ కోర్సులకు సంబంధించి కూడా సెల్ఫ్ సెంటర్‌ను వేయించుకున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. దీనిపై ఉన్నతాధికారులు విచారిస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని చెబుతున్నారు. దూరవిద్యకు సంబంధించిన ప్రశ్నపత్రాలను ఏరోజుకారోజు కాస్త ముందు పంపినట్టయితే అక్రమాలకు చెక్ చెప్పేందుకు అవకాశం ఉంటుందని చెబుతున్నారు.

నిరంతరం తనిఖీలు చేస్తున్నాం

- దూరవిద్య సంచాలకులు ప్రొఫెసర్ డీఏ నాయుడు

డిగ్రీ, పీజీ పరీక్షల నిర్వహణను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, తనిఖీలు నిర్వహిస్తున్నామని దూరవిద్య సంచాలకులు ప్రొఫెసర్ డీఏ నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం కొత్తవలసలోని ప్రగతి డిగ్రీ కళాశాలను ఏయూ నుంచి వెళ్లిన స్క్వాడ్ తనిఖీ చేయగా, ఎనిమిది మంది విద్యార్థులు పట్టుబడ్డారన్నారు. వారిపై తదుపరి చర్యలు తీసుకోవాలని పరీక్షల విభాగానికి నివేదిక పంపిస్తున్నామన్నారు. అందులో ఏడుగురు చూచిరాస్తుండగా, ఇంకొకరు...వేరొకరి బదులు పరీక్ష రాస్తున్నట్టు గుర్తించడం జరిగిందన్నారు.

యథేచ్ఛగా అక్రమ లేఅవుట్లు

... 5వ పేజీ తరువాయి

లేదన్న ఆరోపణలు ఉన్నాయి. లైనుకొత్తూరు పంచాయతీతో పాటు కృష్ణాపురం ప్రాంతాల్లో పంచాయతీ అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదు. దీనిపై రేగుపాలెం సెక్రటరీ రవిని వివరణ కోరగా రేగుపాలెం పంచాయతీ పరిధిలో ల్యాండ్ కన్వర్షన్ లేకుండా నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులను నిలిపివేశామని, వారికి ఇప్పటికే నోటీసు ఇచ్చామని తెలిపారు.

అనధికార నిర్మాణాల క్రమబద్ధీకరణకు అవకాశం

... 5వ పేజీ తరువాయి

నిర్మించినవారు. నిబంధనలు అతిక్రమించి బహుళ అంతస్థులు నిర్మించిన భవన యజమానులు బీపీఎస్ పథకం పరిధిలోకి వస్తారని, తప్పనిసరిగా క్రమబద్ధీకరించుకోవాలని టౌన్ ప్లానింగ్ అధికారి సత్యనారాయణ హెచ్‌వీ సత్యనారాయణ కోరారు. ముందుగా రూ.10 వేలు నుంచి రూ.15 వేలు వరకు దరఖాస్తు ఫీజు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. తరువాత బీపీఎస్ చేసుకోవడానికి పూర్తి ఫీజు ఎంత చెల్లించాలి అనేది టౌన్ ప్లానింగ్ అధికారులు తెలియజేస్తారు. క్రమబద్ధీకరణ ఫీజు వాయిదాల పద్ధతిలో చెల్లించుకోవడానికి ఆరు నెలలు గడువు ఇస్తారు.

క్రమబద్ధీకరించుకోకపోతే క్రిమినల్ కేసులు తప్పవు

క్రమబద్ధీకరించుకోని భవనాలకు బ్యాంకు రుణాలు ఇవ్వరు. సంబంధిత భవన యజమానుల పై పురపాలక అధికారులు క్రిమినల్ చర్యలు తీసుకుంటారు. ఆస్తి విలువ పడిపోతుంది. అవసరానికి అమ్ముకోవడానికి అవకాశం ఉండదు. కోర్టు ఆదేశాలతో భారీగా అపరాధ రుసుము విధించడం, భవనాలు కూల్చేసే అవకాశాలు ఉన్నాయి. 200 శాతం ఆస్తిపన్ను చెల్లించాల్సి వస్తుందని అధికారులు అంటున్నారు.

రేషన్ డిపోల్లో సీసీ కెమెరాలు

- బియ్యం విక్రయాలకు చెక్ చెప్పేందుకు ఉన్నతాధికారుల నిర్ణయం
- తొలుత నెల్లూరు జిల్లాలో ఏర్పాటు
- అక్కడ పనితీరు మదించిన తరువాత మిగిలిన జిల్లాల్లో...
- ముందు గోదాముల్లో ఏర్పాటు చేయాలంటున్న డీలర్లు



విశాఖపట్నం/గాజువాక/ఆరిలోవ, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి):

ప్రజా పంపిణీ వ్యవస్థలో అక్రమాలను అరికట్టడానికి పౌర సరఫరాల శాఖ కొత్త ప్రతిపాదన తెరపైకి తీసుకువచ్చింది. ప్రతి రేషన్ డిపోలో సీసీ కెమెరాలు అమర్చాలని ప్రతిపాదించింది. తొలుత నెల్లూరు జిల్లాలో ప్రయోగాత్మకంగా ఈ కెమెరాలు ఏర్పాటుచేస్తున్నారు. రెండు, మూడు నెలల్లో అన్ని జిల్లాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి పౌర సరఫరాల శాఖ సర్వర్‌కు అనుసంధానం చేస్తారు. రేషన్ డీలర్ల అసోసియేషన్‌ల ప్రతినిధులు ఇటీవల పౌర సరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్‌ను కలిసినప్పుడు ఈ విషయం చర్చకు వచ్చింది.

ప్రభుత్వం కిలో బియ్యం రూ.46 చొప్పున కొనుగోలు చేసి డిపోల ద్వారా కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తోంది. అయితే పౌర సరఫరాల శాఖ సరఫరా చేసే బియ్యం వినియోగించేందుకు కార్డుదారుల్లో అత్యధికులు విముఖత చూపుతున్నారు. డీలర్ వద్దకు వెళ్లి వేలిముద్ర వేసి కిలోకు రూ.12 నుంచి రూ.15 సొమ్ములు తీసుకుంటున్నారు. డీలర్లు ఆ బియ్యాన్ని వ్యాపారులకు విక్రయిస్తున్నారు. ఈ అక్రమ వ్యాపారానికి తెరదించాలని మంత్రిని అధికారులు కోరారు. డిపోల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుచేస్తే బియ్యానికి బదులు సొమ్ములు తీసుకునే ప్రక్రియకు చెక్ పడుతుందని సూచించారు. ఈ నేపథ్యంలో సీసీ కెమెరాలను ఏర్పాటుచేసుకోవాలని అధికారులు ప్రతిపాదించగా నెల్లూరు జిల్లాలో డీలర్లు ముందుకు వచ్చారు. ఆ జిల్లాలోని అన్ని డిపోల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు తరువాత పనితీరును మదించి మిగిలిన జిల్లాల్లో అమలు చేయాలని నిర్ణయించారు.

రేషన్ డిపోల్లో సీసీ కెమెరాల ఏర్పాటును స్వాగతిస్తున్నామని, అయితే ముందుగా పౌర సరఫరాల సంస్థ గోదాముల్లో పెట్టాలని డీలర్లు కోరుతున్నారు. పౌర సరఫరాల సంస్థ గోదాముల నుంచి ప్రతి నెలా సరకులను డిపోలకు సరఫరా చేస్తారు. అయితే ప్రతి బస్తాలో కిలో నుంచి రెండు కిలోల బియ్యం తక్కువగా ఉంటున్నట్టు డీలర్లు చెబుతున్నారు. అందువల్ల తొలుత గోదాముల్లో అక్రమాలు అరికట్టేందుకు అక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటుచేయాలని డీలర్లు కోరుతున్నారు. అలాగే డీలర్లకు ప్రతి కిలోకు ఇప్పుడు ఇస్తున్న రూపాయి కమీషన్‌ను మూడు రూపాయలకు పెంచాలని అడుగుతున్నారు. అక్రమ బియ్యం కొనుగోలు చేసే రైస్ మిల్లుల వద్ద కూడా సీసీ కెమెరాలు ఏర్పాటుచేయాల్సి ఉంది.

రామన్నపాలెం రోడ్డుకు మహర్దశ

ప్రస్తుతం 12 అడుగులు ఉండగా 100 అడుగులకు అభివృద్ధి

- కంపెనీలు రానుండడంతో ఉన్నతాధికారులు నిర్ణయం
- ఇప్పటికే కలెక్టర్‌కు సర్వే నివేదిక పంపిన రెవెన్యూ సిబ్బంది



ప్రస్తుతం పన్నెండు అడుగులుగా ఉన్న రామన్నపాలెం రోడ్డు

మాకవరపాలెం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి):

మండలంలోని రామన్నపాలెం రోడ్డుకు మహర్దశ పట్టనుంది. ఇప్పటి వరకు పన్నెండు అడుగులు ఉన్న ఈ రోడ్డు వంద అడుగులుగా మారబోతోంది. ప్రస్తుతం ఇక్కడ ఏపీఐఐసీకి సంబధించిన 300 ఎకరాల భూమితో పాటు 737 సర్వే నంబరులో 410 ఎకరాల ప్రభుత్వ కొండ పోరంబోకు ఉంది. అయితే ఇటీవల 737 సర్వే నంబరులో 150 ఎకరాల భూమిని డోస్కో కంపెనీకి సంబంధించి తీసుకున్నారు. అలాగే మరికొద్ది రోజుల్లో మరికొన్ని కంపెనీలు రానుండడంతో రామన్నపాలెం సెంటరు నుంచి 737 సర్వే నంబరులో ఉన్న ప్రభుత్వ భూమి వరకు వంద అడుగుల రోడ్డు ఏర్పాటు చేయాలని అధికారులు భావిస్తున్నారు. దీనికోసం సర్వే చేయాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ నర్సీపట్నం డివిజనల్ అధికారికి సూచించారు.

ఇందులో భాగంగానే స్థానిక మండల సర్వేయర్ వెంకటేశ్వరరావు సర్వే చేసి నివేదిక అందజేశారు. అయితే తొలుత రామన్నపాలెం సెంటరు నుంచి ఎరన్నపాలెం గ్రామంలో బడి సర్వే నంబరు 737 ప్రభుత్వ భూమికి రోడ్డు వేయాలని నిర్ణయించారు.

అయితే అనేక ఇబ్బందులు ఉన్నాయని స్థానిక అధికారులు గుర్తించి చివరకు రామన్నపాలెం సెంటరు నుంచి ఏపీఐఐసీ భూముల్లో నుంచి 737 సర్వే నంబరులో ఉన్న ప్రభుత్వ భూమి వరకు వందల అడుగులు రోడ్డు వేసేందుకు నిర్ణయించారు. ఈ రోడ్డు అభివృద్ధి చెందనుందని తెలుసుకున్న ఆయా ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

శబరిమలైకు బయల్దేరిన ఆర్టీసీ బస్సు



బస్సులో బయల్దేరిన ప్రయాణికులు

అనకాపల్లి టౌన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రమైన అనకాపల్లి ఆర్టీసీ డిపో నుంచి బుధవారం సాయంత్రం శబరిమలైకు బస్సు బయల్దేరింది. తొలుత డీపీటీవో వి.ప్రవీణ బస్సును ప్రారంభించారు. వారం రోజుల ప్యాకేజీలో భాగంగా 34 మంది మాలధారణ చేసిన భక్తులు పయనమై వెళ్లారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ హనుమశ్రీ, సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగులకు క్రీడా పోటీలు

అనకాపల్లి టౌన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో డిసెంబరు రెండో తేదీన దివ్యాంగులకు క్రీడా పోటీలు నిర్వహించనున్నట్టు జిల్లా క్రీడాభివృద్ధి అధికారిణి పి.శైలజా తెలిపారు. క్యారమ్స్, ట్రై సైకిల్ రన్, షాట్‌పుట్ పోటీలను స్త్రీ, పురుషుల విభాగాల్లో పోటీలు ఏర్పాటు చేస్తున్నట్టు వివరించారు. బ్యాడ్మింటన్ పోటీలు ఈ గురువారం పరవాడ కేవీకే ఇండోర్ స్టేడియంలో నిర్వహించనున్నామని పేర్కొన్నారు. వివరాలకు 81254 16870, 93327 77778లను సంప్రదించాల్సిందిగా కోరారు.

బాలికలు ఉన్నతంగా ఎదగాలి

- భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ విజయకృష్ణన్
- ఎస్పీ తుహిన్ సిన్హా, ఎమ్మెల్యే 'పంచకర్ల'తో కలిసి సీఎస్‌ఆర్ నిధులతో సమకూర్చిన 426 సైకిళ్లు పంపిణీ

సబ్బవరం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): బాలికలు ఉన్నత విద్యనభ్యసించి ఆర్థికంగా స్థిరపడాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ అన్నారు. ఇక్కడి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆమె జ్యోతి ప్రజలన చేసి, అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టెన్త్, ఇంటర్ విద్యార్థులు బాగా చదువుకుని రానున్న పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఎస్పీ తుహిన్‌సిన్హా మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి వల్ల దుష్పరిణామాలపై జిల్లాలో 3500 పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కల్పించినట్టు చెప్పారు. డ్రగ్స్, గంజాయి వంటి వాటి జోలికి వెళ్లి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. గంజాయికి సంబంధించి ఎటువంటి సమాచారం తెలిసినా వెంటనే టోల్ ఫ్రీ నంబరు 112కు కాల్ చేయాలని సూచించారు. ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్టు చెప్పారు. బాలికలు బాగా చదువుకొని వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సీఎస్‌ఆర్ నిధుల కింద జాతీయ రహదారుల సంస్థ (ఎన్‌కేసీ ప్రాజెక్టు ప్రైవేటు లిమిటెడ్ గుర్గావ్, హరియానా) సమకూర్చిన 426 సైకిళ్లను పలు ప్రభుత్వ, జెడ్పీ హైస్కూళ్లు, కళాశాలల బాలికలకు కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే, జాతీయ రహదారుల సంస్థ పథక సంచాలకులు రోహిత్‌కుమార్ చేతుల మీదగా అందజేశారు. అనంతరం కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యేలు కళాశాల నుంచి జోడుగుళ్ల జంక్షన్ వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. డ్రగ్స్ భూతాన్ని తరిమి కొడదాం, డ్రగ్స్ రహిత ఏపీని సాకారం చేద్దాం తదితర నినాదాలతో ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో డీఈవో అప్పారావునాయుడు, తహశీల్దార్ చిన్నికృష్ణ, ఎంపీడీవో పద్మజ, ఎంపీపీ బోకం సూర్యకుమారి, వినోద్‌బాబు, ప్రత్యేక అధికారులు ఎస్‌డీ అనిత, రమామణి, వార్డు/ సచివాలయాల సమన్వయాధికారిణి ముంజులా వాణి, ప్రిన్సిపాల్ శిరీషారాణి తదితరులతో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.



సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ తుహిన్ సిన్హా, ఎమ్మెల్యే రమేశ్‌బాబు

... 5వ పేజీ తరువాయి

పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 2025 మార్చి 31న ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అనకాపల్లి నుంచి అచ్యుతాపురం వరకు ఫ్లైఓవర్‌తో పాటు రోడ్డు నిర్మాణానికి అచ్యుతాపురంలో శంకుస్థాపన చేశారు. రోడ్డు నిర్మాణ పనులకు రూ.243 కోట్లు మంజూరు చేశారు. ఇది జరిగి దాదాపు ఏడు నెలలు పూర్తికావస్తున్నా, నిర్మాణ పనుల్లో పురోగతి కానరావడం లేదు. అచ్యుతాపురం కూడలి వద్ద ఫ్లైఓవర్, 31 కల్వర్టులు, 16 బాక్స్ కల్వర్టులు, 2 మైనర్ వంతెనలు, సుమారు 15 కిలోమీటర్ల పొడవున రిటర్నింగ్ వాల్, 12 కిలోమీటర్ల పొడవున డ్రైనేజీ, మరో 9.42 కిలోమీటర్ల పొడవున అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, 3.9 కిలోమీటర్ల పొడవున ఇరిగేషన్ కాలువ, సుమారు 2.5 కిలో మీటర్ల పొడవున సర్వీసు రోడ్లు నిర్మించాల్సి ఉంది. ఈ పనులు రెండేళ్ల నిర్దేశించిన గడువులోగా అచ్యుతాపురంలోని ఫ్లైఓవర్‌తో సహా అన్ని పనులు పూర్తి చేసేందుకు సిద్ధంగా ఉన్నా, అడ్డంకులు తప్పడం లేదు. రోడ్డు నిర్మాణ పనులకు సంబంధించి భూములు కోల్పోతున్న ఈ ప్రాంతానికి చెందిన సుమారు 1,200 మంది రైతులకు, రోడ్డు పక్కన స్థిరపడిన వ్యాపారులకు ప్రభుత్వం ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్ (టీడీఆర్) బాండ్లు ఇస్తామని ప్రకటించింది. దీన్ని కొందరు రైతులు, వ్యాపారులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. వాస్తవానికి ప్రభుత్వం 15 ఏళ్ల కిందట టీడీఆర్ బాండ్లను ప్రవేశపెట్టింది. పరిహారం చెల్లించడానికి ప్రభుత్వం వద్ద నిధుల కొరత ఉన్నప్పుడు ప్రభుత్వ నిర్మాణ ప్రాజెక్టులకు టీడీఆర్ బాండ్లు ఇస్తారు. ఈ బాండ్ల విలువ భూమి సాధారణ విలువ కంటే నాలుగు రెట్లు అధికంగా ఉంటుందని, టీడీఆర్ బాండ్ అంటే వాస్తవానికి ఆధీకృత సర్టిఫికెట్ రూపంలో ఉన్న భూమి అని నిపుణులు చెబుతున్నారు. ప్రభుత్వ బ్యాంకింగ్ రంగంలో డిమాండ్ డ్రాఫ్టల మాదిరిగా టీడీఆర్ బాండ్లను జారీ చేస్తారు. వీటిని రాష్ట్రంలో ఎక్కడైనా బిల్డర్లకు అమ్ముకొనే అవకాశం ఉంటుంది. కానీ రైతులు దీనిపై అవగాహన లేక వ్యతిరేకిస్తుండడంతో పనులు సాగడం లేదు. అచ్యుతాపురం, పరవాడ, రాంబిల్లి మండలాల్లో పరిశ్రమలకు, ఎన్‌వోఏబీ ప్రాజెక్టుకు ఈ రోడ్డు పూర్తయితే ఎంతో ఉపయోగకరం. అంతే కాకుండా స్థానికుల రాకపోకలకు ఇబ్బందులు ఉండవు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం రోడ్డు నిర్మాణ పనులు చేపట్టేందుకు చర్యలు చేపట్టింది. కానీ భూములు కోల్పోతున్న రైతులు, రోడ్డు పక్కన వ్యాపారులు తమకు టీడీఆర్ బాండ్లు వద్దని, 2013 భూసేకరణ చట్టం ప్రకారం నగదు పరిహారంగా చెల్లింపులు జరపాలని డిమాండ్ చేస్తున్నారు. ఇదే అంశంపై కొందరు కోర్టును కూడా ఆశ్రయించారు. టీడీఆర్ బాండ్లతో ప్రయోజనాలను విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (వీఎంఆర్‌డీఏ) అధికారులు, స్థానిక రెవెన్యూ అధికారులు గ్రామాల్లో బృందాలుగా ఏర్పడి సభలు నిర్వహించి మరీ అవగాహన కల్పించే ప్రయత్నం చేసినా ఫలితం లేకుండా పోయింది. భూములు కోల్పోనున్న కొందరు రైతులు రోడ్డు పనులను నిలిపేయాలని కోర్టును ఆశ్రయించినట్టు తెలిసింది. దీంతో పనులు మరింత మందగించాయి. అచ్యుతాపుం కూడలిలో నిర్మిస్తున్న ఫ్లైఓవర్ పనులు మాత్రం జరుగుతున్నాయి. పిల్లర్ల వరకు కొన్ని చోట్ల పనులు జరిగినా పూడిమడక సమీపంలో కొందరు వ్యాపారులు టీడీఆర్ బాండ్లను వ్యతిరేకిస్తున్నారు.

పనులు పూర్తయ్యే మార్గమేదీ?



రిటర్నింగ్ వాల్ నిర్మాణం

ముందుకు సాగని భూసేకరణ

అనకాపల్లి నుంచి అచ్యుతాపురం వరకు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టేందుకు సంబంధిత కాంట్రాక్టరు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో సహా సిద్ధంగా ఉన్నారు. కానీ రెవెన్యూ అధికారులు భూమి అప్పగించకపోవడంతో రోడ్డు పనులకు ఆటంకం కలుగుతోంది. ఇప్పటి వరకు 500 మీటర్ల పొడవు గల రోడ్డు పక్కన భూమికి మాత్రమే క్లియరెన్స్ ఉండడంతో ఆయా పనులు జరుగుతున్నాయి. మిగిలిన అన్ని చోట్ల భూములు ఇచ్చేందుకు తమకు టీడీఆర్ బాండ్లు కాకుండా నగదు చెల్లించాలని రైతులు కోరుతుండడంతో పనులు సాగడం లేదు. పనులు ప్రారంభమైన నాటి నుంచి అచ్యుతాపురం కూడలిలోని ఫ్లైఓవర్ పనులు మాత్రమే జోరుగా సాగుతున్నాయి. అచ్యుతాపురం, కొండకర్ల, మునగపాక మీదుగా వేయాల్సిన రోడ్డు నిర్మాణ పనులు మాత్రం ముందుకు సాగడం లేదు. ఇప్పటికైనా జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని రైతులతో సానుకూల వాతావరణంలో చర్చలు జరిపి, ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతగానో దోహదపడే అనకాపల్లి, అచ్యుతాపురం రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని పలువురు కోరుతున్నారు.

క్రైం... crime news

ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

అనకాపల్లి టౌన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పట్టణంలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి ఎస్ఐ ఎ.వెంకటేశ్వరరావు తెలిపిన వివరాలివి. అనకాపల్లిలోని జగన్నాథస్వామి ఆలయ సమీపంలో మేనమామ కామిరెడ్డి రాజబాబు వద్ద గొలుగొండ మండలం చోద్యం గ్రామానికి చెందిన భీమిరెడ్డి రామరాజు (16) ఉండేవాడు. ఇంటర్ మొదటి సంవత్సరం ఇక్కడి ఏఎంఏఎల్ కళాశాలలో చదువుతుండేవాడు. అయితే తనకు చదువుపై శ్రద్ధ లేదని, ఇంటికి వచ్చేస్తానని తల్లికి చెబుతుండేవాడు. షాపింగ్‌మాల్‌లో పనిచేస్తున్న మేనమామ రాజబాబు అయ్యప్ప మాల ధరించి కోట్నివీధి ఆశ్రమంలో ఉంటున్నారు. రామరాజు తన తమ్ముడు వెంకటరణకు మంగళవారం సాయంత్రం ఫోన్ చేస్తే ఎత్తకపోవడంతో 'నేను చనిపోతున్నాను' అని వాయిస్ మెసేజ్ పెట్టాడు. రాత్రి పది గంటల సమయంలో తమ్ముడు వెంకటరమణ తన మేనమామ రాజబాబుకు ఫోన్ చేశాడు. మాల ధరించి ఉన్నందున రాజబాబు తన నివాసం ఉంటున్న ఇంటికి రాలేదు. బుధవారం ఉదయం ఇంటికి వచ్చి తలుపులు వేసి ఉండడంతో గట్టిగా తోయగా తెరుచుకున్నాయి. రామరాజు ఫ్యాన్‌కు ఉరివేసుకొని మృతి చెంది ఉండడాన్ని గుర్తించి పట్టణ పోలీసులకు ఆయన ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ వెంకటేశ్వరరావు తెలిపారు.

పురుగుల మందు తాగి యువకుడి మృతి

అచ్యుతాపురం రూరల్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఖాజీపాలేనికి చెందిన యువకుడు పురుగుల మందు తాగి విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. ఇందుకు సంబంధించి సీఐ చంద్రశేఖరరావు కథనం ప్రకారం వివరాలివి. మంగళవారం సాయంత్రం బద్ది నాగేశ్వరరావు (34) ఇంటి నుంచి బయటకు వెళ్లి గడ్డి మందు సేవించాడు. రాత్రి ఏడు గంటల సమయంలో అనుమానాస్పదంగా ఇంటికి తిరిగి వచ్చాడు. నోటి నుంచి నురగలు రావడం గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన అనకాపల్లి ఎన్టీఆర్ వైద్యాలయానికి తరలించారు. పరిస్థితి విషమించడంతో విశాఖలో కేజీహెచ్‌కు తరలించగా, చికిత్స పొందుతూ బుధవారం మధ్యాహ్నం మృతి చెందాడు. తమ్ముడు ఉపేంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ చెప్పారు. అయితే నాగేశ్వరరావు మృతికి కారణాలు తెలియరాలేదు.

కుమార్తె పెళ్లి ఆగిపోవడంతో తండ్రి ఆత్మహత్య

విశాఖపట్నం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): కుమార్తె పెళ్లి ఆగిపోవడంతో మనస్తాపానికి గురైౖ రియల్ ఎస్టేట్ వ్యాపారి పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి మృతుడి తల్లి పోలీసులకు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. హైదరాబాద్‌కు చెందిన ర్యాలీ శ్రీనివాసరావు (57) అక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటారు. భార్య, కుమార్తె, కుమారుడు హైదరాబాద్‌లో ఉంటుండగా, శ్రీనివాసరావు మాత్రం తన తల్లి సత్యవతితో కలిసి పీఎం పాలెంలోని ఐబీఆర్ ఎన్‌క్లేవ్‌లో నివాసం ఉంటున్నారు. శ్రీనివాసరావు అప్పుడప్పుడు హైదరాబాద్‌లోని భార్యాపిల్లలు వద్దకు వెళ్లి వస్తుంటారు. ఆయన కుమార్తె హైదరాబాద్‌లోని ఒక కార్పొరేట్ ఆస్పత్రిలో వైద్యురాలిగా పనిచేస్తోంది. ఆమెకు పెందుర్తి సమీపంలోని చినముషిడివాడకు చెందిన బోని శ్రీనివాసరావు కుమారుడి (బ్యాంకు ఉద్యోగి)తో ఈ ఏడాది మార్చిలో పెళ్లి నిశ్చయమైంది. ఈనెల 25న వివాహం చేయాలని ముహూర్తం పెట్టుకున్నారు. కుమార్తె పెళ్లికి సంబంధించి బంధువులు, స్నేహితులకు కార్డులు పంపిణీ చేయడంతోపాటు ఏర్పాట్లన్నీ శ్రీనివాసరావు పూర్తిచేశారు. ఇంతలో ఏమైందోగానీ పెళ్లిని రద్దు చేసుకుంటున్నట్టు పెళ్లి కుమారుడి తరఫువాళ్లు శ్రీనివాసరావుకు చెప్పారు. దీంతో ఆయన పెళ్లి కుమారుడి ఇంటికి వెళ్లి పెళ్లి రద్దు చేసుకోవద్దని కాళ్లావేళ్లాపడి వేడుకున్నారు. కానీ వారి నిర్ణయం మారకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. విజయనగరంలో పెళ్లికి వెళుతున్నానని తల్లికి చెప్పి మంగళవారం (ఈనెల 25) రాత్రి ఏడు గంటల సమయంలో శ్రీనివాసరావు ఇంటి నుంచి బయటకు వచ్చిన చేరలేదు. బుధవారం ఉదయం సుమారు ఆరు గంటల సమయంలో పోలీస్ కానిస్టేబుల్ ఒకరు సత్యవతికి ఫోన్ చేసి 'మీ కుమారుడి కారు పీఎం పాలెం క్రికెట్ స్టేడియం వద్ద సర్వీసు రోడ్డులో ఉంది. ఆయన చనిపోయి ఉన్నాడు. పక్కన పురుగుల మందు డబ్బా ఉందని' సమాచారం ఇచ్చారు. దీంతో ఆమె గాజువాకలో ఉంటున్న తన అల్లుడు, కుమారుడి బావమరిదికి సమాచారం ఇవ్వడంతో వారు అక్కడకు వెళ్లారు. కాగా శ్రీనివాసరావు తాను తీవ్ర మనస్తాపానికి గురయ్యానని హైదరాబాద్‌లో ఉంటున్న తన కుమారుడితోపాటు గాజువాకలో ఉంటున్న సోదరి భర్త, తన బావమరిదికి, స్నేహితుడికి సూసైట్‌నోట్‌ను వాట్సాప్‌లో పంపించారు. మృతుడు తల్లి సత్యవతి ఫిర్యాదు మేరక పోలీసులు కేసు నమోదు చేశారు.

విజయరామరాజుపేట బ్రిడ్జికి త్వరలో మోక్షం

... 5వ పేజీ తరువాయి

మండలంలోని వెంకన్నపాలెం మొదలు రోలుగుంట వరకు గల మార్గంలో ఉన్న చిన్న చిన్న వంతెనలు, కల్వర్టులన్నీ ఈ పనుల జాబితాలో నుంచి తప్పించేశారు. విజయరామరాజుపేట వద్ద వంతెన కూడా ఈ పనుల జాబితాలో నుంచి తొలగించేశారు. ఒక పక్క కాజ్‌వే కొట్టుకుపోవడం, దాని నిర్మాణానికి నిధులు వెచ్చించకపోవడంతో అధికారులపై ఒత్తిడి పెరిగింది. దీంతో ఉన్నతాధికారులు ప్రత్యామ్నాయంగా ఎన్‌డీబీ రోడ్డులో కొంత మేర రోడ్డు పనులకు కోతపెట్టి ఆ నిధులతో విజయరామరాజుపేట వద్ద శాశ్వత వంతెన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ ప్రకారం చోడవరం సమీపంలోని గౌరీపట్నం జంక్షన్‌నుంచి విజయరామరాజుపేట వరకు గల రోడ్డు పనులను నిలిపివేసి, ఆ నిధులతో తొలుత వంతెన పూర్తి చేస్తారు. ఆ తరువాత ఈ రోడ్డు పనులకు వేరే గ్రాంటు నుంచి నిధులు మంజూరు చేయించి పనులు చేపట్టేలా అధికారులు ప్రణాళిక రూపొందించారు. అధికారుల నిర్ణయంతో విజయరామరాజుపేట వంతెన నిర్మాణానికి ఆటంకం తొలగినట్టయింది. వచ్చే ఏడాది మార్చిలోగా ఎన్‌డీబీ పనులు పూర్తి చేయవలసి ఉంది. ఇదే సమయంలో వంతెన నిర్మాణం కూడా మొదలుకానున్నట్టు ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ జాన్ సుధాకర్ తెలిపారు. రోడ్డు బాగోలేక ఇబ్బందులు పడుతున్న ప్రజలు వంతెనలు కూలిపోయి కూడా మరింత అవస్థలు పడుతున్నారు. ఈ సమయంలో శాశ్వత వంతెన నిర్మాణానికి ఆటంకం తొలగి నిధుల సమస్య తీరడంతో విజయరామరాజుపేట వద్ద తాచేరుపై పక్కా వంతెన నిర్మాణానికి మార్గం సుగమమైంది.

చికెన్ ధరలు

బ్యాగ్	రూ.లలో
రైతు ధర	103.00
లైవ్ ధర	123.00
విత్ స్కిన్	216.00
స్కిన్ లెస్	226.00

కోడి గుడ్లు (నెక్)

వంద గుడ్లు	రూ.లలో
విశాఖపట్నం	635
విజయనగరం	639
శ్రీకాకుళం	639